విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 06-12-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 75 పేజీలు : 8 వెల : 1 రూపాయి

వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మూమెంట్ కు ఆద్యులు (ఫౌండర్) అల్వార్ దాస్

- వాకర్స్ క్లబ్ ఫౌండర్ గా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన అల్వార్ దాస్
- 1986లో ఒక్క క్లబ్ తో ప్రారంభమై నేటికి 1270 శాఖోపశాఖలు క్లబ్ లుగా రూపాంతరం
- నడకతో ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే వాకర్స్ క్లబ్ ముఖ్య ఉద్ధేశ్యము
- ప్రకృతి విపత్తులలో పలు ప్రజా సంక్షేమ సేవా కార్యక్రమాలు, వైద్య, రక్తదాన శిభిరాలు ఏర్పాటు
- **నేడు వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 వార్షిక సర్వ సభ్య సమావేశం**
- ముఖ్య అతిథులుగా పలువురు ప్రముఖుల హాజరు
- వాకర్స్ గవర్నర్ మరియు క్యాబినెట్ మెంబర్స్ సమక్షంలో పలు తీర్మానాలు
- **2021 నూతన కార్యవర్గం ప్రకటన**



వాకర్స్ క్లబ్ ... కాలినడక సభ్యుల సంఘం... *ఆరోగ్య అవసరాలలో అత్యంత ప్రాధాన్యమై, మానవ మనుగడ లో కీలక పాత్ర పోషిస్తున్న నడక నేటి యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరికి దివ్యౌషధమని భావించిన ఓ మహోన్నత వ్యక్తి (అల్వార్ దాస్) సంకల్పం నుండి ఉద్భవించిన ఆలోచనకు ప్రతిరూపమే వాకర్స్ ఇంటర్నేషనల్ (క్లబ్) మూమెంట్..... ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో విశాఖ సాగర తీరం వేదికగా ఒక వ్యక్తి తో ప్రారంభమైన నడక తోటివారికి స్ఫూర్తిని నింపుతూ నడిచే వారికి కూడా ఒక సంఘం ఉండాలనే సంకల్పంతో 1986 సంవత్సరంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, అల్వార్‌దాస్ ఎడ్యుకేషనల్ గ్రూప్ అధినేత సుంకరి అల్వార్ దాస్ మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో వాకర్స్ క్లబ్ మూమెంట్ ప్రారంభించారు. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఒక్క క్లబ్ తో ప్రారంభమైన వాకర్స్ మూమెంట్ పలువురి ప్రోత్సాహంతో నేటికీ 1270 క్లబ్బులు గా వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకుంది అంటే వాకర్స్ క్లబ్ పురోభివృద్ధి కి పెద్దలు చేసిన కృషి మరువలేనిది.*

వాకర్స్ ప్రార్థన

ఎక్కడ - మనస్సు నిర్భయంగా ఉంటుందో !
శిరస్సు సగర్వంగా నిలుస్తుందో !
ఎక్కడ - విజ్ఞానం అందరికీ అందుబాటులో ఉంటుందో !
ఎక్కడ - సంకుచిత విశ్వాసాల ఇరుకు గోడలలో
ప్రపంచం ముక్కలుగా విచ్ఛిన్నం కాకుండా ఉంటుందో
ఎక్కడ - సత్య గర్భంలో నుంచి పలుకులు బయటకు వెలువడతాయో !
ఎక్కడ - అలుపెరుగని పోరాటం తన ఉచ్చస్థితిని అందుకుంటుందో !
ఎక్కడ - వివేకమనే నిర్మల ప్రవాహము తుచ్ఛ ఆచారాల
చీకటి ఏడారిలో దారితప్పిపోదో !
ఎక్కడ - శాశ్వతమగు క్రియాశీల భావాలతో నీ మనసు
నిన్ను ఎక్కడికి నడిపిస్తుందో!
ఓ ప్రభూ ! అట్టి స్వాతంత్ర్యస్వేచ్ఛామయ స్వర్గంలోకి
పయనించుటకు మానవాళిని మేలు కొలుపు

ఏ యు మాస్టర్స్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ లో విలీనం అయిన సందర్భంగా డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ పిల్లా అర్జునుడు ఆధ్వర్యంలో ఏయూ మాస్టర్స్ క్లబ్ సభ్యులను ఆహ్వానిస్తున్న సందర్భంలో (కుడి నుండి) డాక్టర్ ప్రేమానందం (ఏయూ ప్రొఫెసర్), బి చంద్రశేఖర్ (విజయభాను ఎడిటర్) విశ్వేశ్వరరావు (మెడికల్ ఏ యు), వై వి నారాయణ రావు (మెడికల్ ఏయు), డి పోలరావు (శ్రీ తిరుమల ఎస్టేట్స్ అధినేత), ఏ లక్ష్మిరెడ్డి ఎన్ జి ఎఫ్, (గవర్నర్ ఎలక్ట్ 2020) తదితరులు

మానవ దైనందిన జీవితంలో ఎదుగుదలతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్య ఉద్ధేశ్యంతో ఆరోగ్యంమే మహాభాగ్యం అనే నినాదంతో విశాఖ సాగర తీరం వేదికగా మాజీ మంత్రి, దివంగత నేత సుంకరి అల్వార్‌దాస్ 1986లో మొదట ఒక వాకర్స్ క్లబ్‌గా ప్రారంభించి 10ఏళ్ళపాటు ఫౌండర్‌గా, అధ్యక్షులుగా వుంటూ అనంతరం విజయనగరం తోష్నివాలా వారికి అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పి వాకర్స్ క్లబ్ అభివృద్ధికి అల్వార్‌దాస్ ఎంతగానో కృషి చేశారు. నాటి నుండి దినదినాభివృద్ధి చెందుతూ నేటికి 1270 క్లబ్‌లు చేరుకున్నాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రోత్సహించడం, తోటివారితో పరిచయాలు పెంచుకుని సేవా దృక్పధాన్ని అలవర్చుకోవడమే వాకర్స్‌క్లబ్ ముఖ్య ఉద్ధేశ్యం.

క్లబ్ అంటే నడిచే సభ్యుల సంఘమని, ఆరోగ్య సూత్రాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ వాకర్స్‌క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, వాకర్స్ ఇంటర్నేషనల్ పేరుతో ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 101 (విశాఖపట్నం)లో గవర్నర్ పిల్లా అర్జునుడు నేతృత్వంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు వాకర్స్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ పిల్లా అర్జునుడు మాట్లాడుతూ 1986లో వాకర్స్‌క్లబ్ ప్రారంభించిన నాటి నుండి విశాఖపట్నం డిస్ట్రిక్ట్ 101 24వ జిల్లా అధ్యక్షులుగా ఏబి కుప్పురాం కొనసాగుతున్నారని అన్నారు. దేశం మొత్తంమీద 10 జిల్లాలుగా విభజించారని, అందులో విశాఖపట్నం 101గానూ, విజయనగరం, శ్రీకాకుళం 102గానూ, ఇందులో 101 విశాఖను ఏడు జోన్లుగా విభజించారన్నారు. డిస్ట్రిక్ట్ 101లో 19వ గవర్నర్‌గా వాకర్ పి.అర్జునుడు(ఎంజిఎఫ్) కొనసాగుతున్నారన్నారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్‌లు, రీజనల్ కౌన్సిలర్లు ప్రతిజిల్లాకు డిస్ట్రిక్ట్ గవర్నర్స్ వుంటారన్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్స్ సంవత్సరం మొత్తంమీద సేవా కార్యక్రమాలు కొరకు ఇయర్ క్యాలండర్‌ను తయారుచేయుదురు. క్లబ్‌కు ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, జాలీ వాకర్ మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ వుంటారన్నారు. క్లబ్ ప్రెసిడెంట్‌గా చేసిన వ్యక్తి మరుసటి సంవత్సరం డిప్యూటీ గవర్నర్‌గానూ, తరువాత గవర్నర్ ఎలక్ట్‌గానూ పిదప గవర్నర్‌గానూ తరువాత రీజనల్ కౌన్సిలర్‌గానూ తరువాత ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గానూ ఎదుగుతూ నాయకత్వ లక్షణాలు నేర్చుకుందురు. క్లబ్ అధ్యక్షులు, గవర్నర్లు, కార్యవర్గం సంవత్సరం మొత్తం మొదటి రెండు నెలల్లో అనగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌తో ఇన్‌స్టాల్ చేయబడి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. క్లబ్ అధ్యక్షులు ప్రతి నెలా ఒక సేవాకార్యక్రమం ఎంచుకుని నడక పోటీలు, మొక్కలు నాటడం, మెడికల్ క్యాంప్‌లు, బ్లడ్ డొనేషన్ క్యాంప్, అదనంగా సమాజ సేవకు వాకర్ పౌరులను తయారుచేయుదురు. సభ్యులు చెల్లించిన సభ్యత్వ రుసుంతో క్లబ్ కార్యక్రమాలు నిర్వహించబడును. క్లబ్ సభ్యులకు పుట్టినరోజులు, పెళ్లిరోజులు, నేషనల్ ఫెస్టివల్స్ గవర్నర్ పర్యవేక్షణలో క్లబ్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించును. క్లబ్ సభ్యులు వారి నెలవారి కార్యక్రమాలను ప్రథమంగా గవర్నర్‌కు పిదప పై నాయకత్వ నాయకులకు తెలియజేయుదురు. అంతర్జాతీయ వాకర్స్ సంస్థకు ఒక కార్యదర్శి, అడిషినల్ కార్యదర్శి ఉందురు. వీరు అన్ని క్లబ్‌ల యొక్క కార్యక్రమాలు సేకరించి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌కు తెలియబరుచును. మరియు పై నాయకులు నుండి వచ్చు సందేశాలను క్లబ్ లీడర్స్ చెప్పెదరు. ఇవే కాకుండా మహాత్మాగాంధీ ఫెలోషిప్ రూ.10వేలు, సిల్వర్ డోనర్ రూ.30వేలు, గోల్డ్ డోనర్ రూ.50వేలు, ప్లాటినం డోనర్ రూ.70వేలు, స్టార్ డోనర్ రూ.1లక్ష, ఇండోమెంట్ డోనర్ రూ.2లక్షలు రూపాయలు చెల్లించి ఇంటర్నేషనల్ వాకర్ సంస్థను బలోపేతం చేసేందుకు దోహదపడతా రన్నారు. పై మొత్తంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వారు దేశ ప్రజలకు ఎప్పుడైనా విపత్తులు కలిగినప్పుడు ఆ మూలధనం నుంచి వచ్చే వడ్డీ సొమ్మును ఉపయోగిస్తారు. వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌కు మూలధనంగా సుమారు రూ.4కోట్ల రూపాయలు డిపాజిట్లు కలిగివుందన్నారు. ఉదాహరణ : హుదూద్, కరోనా, తెలంగాణ వరదలు మొదలగు విపత్తులకు సంబంధించి 2020 కోవిడ్ సహాయార్థమై ప్రధానమంత్రి సహాయనిధికి రూ.3లక్షలు, తెలంగాణ వరదలకు రూ.50వేలు, హుదుద్ సమయంలో పలు సేవా కార్యక్రమాలు చేశామన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్‌కు అనుసంధానంగా మహిళలకు, మగవారికి ప్రత్యేకంగా క్లబ్‌లు నిర్వహిస్తున్నామని డిస్ట్రిక్ట్ 101లో 120క్లబ్‌లు విశాఖపట్నం జిల్లా మొత్తంలో వున్నాయన్నారు. వారి సర్వసభ్య సమావేశం నేడు అనగా 06-12-20 (ఆదివారం) ఉదయం 10గంటలకు అక్కయ్యపాలెం, నరసింహనగర్‌లో గల సాయిబాలాజీ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో ఉత్తమ క్లబ్‌లకు, ఉత్తమ అధ్యక్షులుకు, కార్యదర్శులకు, ట్రెజరర్లకు, జాలీ

[తరువాయి 8లో..

మనిషికి డబ్బు ఇచ్చే ధైర్యం కంటే మనిషికి మనిషి ఇచ్చే నమ్మకం చాలా గొప్పది

విద్యార్థుల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించాలి

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : విద్యార్థుల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం మద్యాహ్నం ఏయూ వీసీ కార్యాలయంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ మేథమేటిక్స్ విభాగం ఆచార్యులు వి.వి బసవ కుమార్ రచించిన గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ మేథమేటిక్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ శాస్త్రీయ అంశాలతో పుస్తకాలను రచించడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, ఆసక్తి కరంగా అంతర్జాతీయ ప్రమాణాలతో పుస్తక రచన చేయడం అభిలషనీయ మన్నారు. పుస్తక రచయిత బసవ కుమార్‌ను అభినందించారు. పుస్తక రచయిత ఆచార్య వి.వి బసవ కుమార్ మాట్లాడుతూ పుస్తకంలో సులభంగా అర్థమయ్యే విధంగా విషయాలను తెలియజేయడం, ఎక్కువగా ఉదాహరణలో వివరించడం, గణిత భావనలు విపులంగా తెలియజేయడం జరిగిందన్నారు. లీనియర్ ఆల్‌జీబ్రా-కాలిక్యులస్, న్యూమరికల్ మెథడ్స్, సీరీస్, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, కాంప్లెక్స్ అనాలసిస్, స్టాటస్టిక్స్- ప్రోబబులిటీ, లీనియర్ ప్రోగ్రామింగ్ తదితర అంశాలను పొందుపరచడం జరిగిందన్నారు. గతంలో సైతం తాను రచించిన న్యూమరికల్ అనాలసిస్- ఇంటరాటివ్ మెథడ్స్ పుస్తకానికి మంచి ఆదరణ లభించిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు ఇంజనీరింగ్ మేథమేటిక్స్ విభాగాధిపతి శాంతి సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం

శ్రీకాకుళం జిల్లా: గార మండల కేంద్రం బిసి హాస్టల్ లో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం జరిగింది. ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యం లో జరిగిన రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ జె నివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రక్త దానం చేయడం ప్రాణదానం చేయడమేనని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయుటకు ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంద మంది రక్తదానం చేసారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యలో రక్త సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. శ్రీరాములు నాయుడు , డ్వామా పీడీ హెచ్. కూర్మారావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. జగన్మోహన్ రావు, ఏపీడీ లు రోజా రాణి, అలివేలు మంగమ్మ,ఎం.పి.డి.ఓ ఎస్.రామ్ మోహన్ రావు, ఎమ్మార్వో జె.రామా రావు , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పెంకి చైతన్య , ఎపిఓ సంధ్యారాణి, లు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 25న ఇళ్ల పట్టాల పంపిణీ

పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చడానికి ఈ నెల 25 వ తేదీన ఇళ్ల పట్టాలను, ఇళ్ల శంకు స్థాపన, టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అందజేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దాపురం పట్టణానికి చెందిన వాలు తిమ్మాపురం రోడ్డును ఆనుకుని ఉన్న నిర్మాణము పూర్తి కాబడిన టిడ్కో భవనాలను పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టిడ్కో ఈఈ పి.రీటాతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్(డి) కీర్తి చేకూరి పరిశీలించారు. ఈనెల 25 వ తేదీన ఫేజ్-2 కు సంబం ధించి 1720 ఇళ్లకు గాను 300 మందికి అందజేయనున్నట్లు జెసికి తెలియ జేశారు. ఈ నెల 25 తేదీనాటికి పూర్తి స్థాయిలో వసతులు పూర్తి చేయాలన్నారు. అనంతరం సూరంపాలెం రహదారిని ఆనుకుని ఉన్న ఇళ్ల పట్టాల లే అవుట్ లను పరిశీలించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 57 ఎకరాల స్థలంలో 2059 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను ఈనెల 25 వ తేదీన అందజేయ నున్నట్లు మున్సిపల్ కమిషనర్ జేసికి వివరించారు. లబ్దిదారునికి మంజూరు కాబడిన స్థలాన్ని వాలంటీర్ ద్వారా చూపించే మ్యాచింగ్- బ్యాచింగ్ ప్రక్రియను, జియో ట్యాగింగ్ పరిశీలించి జెసి(డి) సంతృప్తిని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ ఆదినారాయణ రావు, టిపిఎస్ శేషగిరిరావు, ఎఇ శ్రీలక్ష్మి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దావీదురాజు తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పడిన రహదారులను ఆధునీకరించండి

ములగాడ: గుంతలు పడిన, తవ్వి వదిలేసిన రహదారులను ఆధునీకరించాలని,సంబంధించిన అధికారులను ప్రభుత్వాన్ని రాష్ట్ర బీజేపీ కార్యనిర్వాహక సభ్యులు, విశాఖ పశ్చిమ బీజేపీ కన్వీనర్ పాలిమేర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు 59 వ డివిజన్ లో పాలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో లో అధ్వానంగా ఉన్న రోడ్డు పరిస్థితి పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వానికి గుంతలు పడిన, తవ్వి వదిలిన రోడ్లను వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి తూట్లు పొడిస్తుందని విమర్శించారు. ఫథకాల పేరుతో డబ్బులు పంచుతూ రాష్ట్ర ప్రజలను సోమరిపోతులగా మార్చుతున్నారని, దీని ఫలితంగా రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో చిక్కుకొని గడ్డు పరిస్థితికి దారి తీస్తుందని ఆందోళనలు వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో తెలంగాణా లోకన్న మెరుగైన స్థానాన్ని కైవసం చేసుకుంటామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కెలూరు గురుమూర్తి, 62 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎం. ప్రకాష్, పాలిమేర గోవిందరావు, మద్దాల రాజు, ఈశ్వరరావు ,వాసు, బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు వేప మొక్కలు పంపిణీ

ములగాడ: గాజువాక డిపో వద్ద గల విజయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు రెండు వందల వేపమొకలను పశ్చిమనియోజకవర్గం సంఘసేవకులు పెదరెడ్ల నానాజీ ఆద్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. అలాగే గాజువాక ఆర్టీసి డిపోలో యూనియన్ నాయకులకు వంద మొక్కలను ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో,లాయర్ మడ్డు భిమారావు,నిలకంఠం, వి ఎస్ రావు, అచ్చుతూరావు, మోహనరావు, ఏకే రావు ,లోవరాజు, తదితరులు పాల్గున్నారు.

ఈనెల 8వ తేదీన తలపెట్టిన భారత్ బంద్ ను జయప్రదం చేయండి

భీమునిపట్నం : వ్యవసాయ, కార్పోరేట్ గుత్త కంపెనీల పరంచేసే మూడు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 8వ తేదీన తలపెట్టిన భారత్ బంద్ ను జయప్రదం చేయాలనీ సిపిఎం నాయకులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు ప్రజలను కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని,విద్యుత్ బిల్లు ను వెనుకకు తీసుకోవాలని,కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని గత 9రోజులు గా రైతులు చేస్తున్న ఉద్యమాలకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు.

తప్పిన ఘోర ప్రమాదం

- తెల్లవారుజామున జరిగిన ప్రమాదం- బస్సు ను ఢీ కొన్న లారీ
- 15 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు
- లారీ డ్రైవెరుకు తీవ్ర గాయాలు
- సకాలంలో స్పందించిన పోలీసులు

మధురవాడ : మహా విశాఖ మధురవాడ కార్ షెడ్ జంక్షన్ వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంలో బస్సును లారీ డీ కొన్న సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలుకా వడంతో చికిత్స కొరకు నగరంలోని ఆసుపత్రికి తరలించారు. వివరా ల్లోకి వెళితే బరంపురం నుండి ప్రయాణికులతో విశాఖ వైపు వస్తున్నా బస్సును సాలూరు నుండి వస్తున్నా లారీ మధురవాడ కార్ షెడ్ సమీపంలో ముందున్న బస్సును డీ కొనడంతో అదుపుతప్పి సర్వీస్ రోడ్డులోకి బోల్తా పడింది దీనితో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాల య్యాయి, లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు ప్రథమ చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించారు, సకాలంలో స్పందించిన పోలీసులు ట్రాఫిక్ కి ప్రమాదానికి గురైన వాహనాలను అక్కడనుండి తరలించారు, పీఎంపాలెం సిఐ రవి కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దిబ్బపాలెంలో వ్యాయమ శాల ప్రారంభం

గాజువాక : నియోజకవర్గంలోని 71వవార్డు దిబ్బపాలెం ఆర్ హెచ్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన తోటరాజ్ ఫిట్నెస్ 11 నూతన వ్యాయమశాలను 65వ వార్డ్ బీజేపీ,జనసేన పార్టీ బలపర్చిన కార్పొరేటర్ అభ్యర్థిణి రెయ్యిరత్న శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మనం నిత్యం వ్యాయామం చేస్తే మనసు ఉల్లాసం తో పాటు, ఆరోగ్య వంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చునని అన్నారు. స్థానిక యువతకు అందుబాటులో వ్యయమశాల ఏర్పాటు చేసిన తోటరాజ్ గారికి అభినందనలు తెలియజేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 72వవార్డు బీజేపీ అభ్యర్థి శ్రీ సిరసపల్లి నూకరాజు, జిమ్ టీం అయినటువంటి సురేష్ ,మురళీ, సంతోష్ ,సునీల్ ,ధను తదితర సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

మహమ్మారి ముగింపుపై కలలు కనొచ్చు

ఊరటనిచ్చే అంశమనే చెప్పాలి!

అయితే, వ్యాక్సిన్ విషయంలో పేద, మధ్యాదాయ దేశాలపై ధనిక దేశాలు ఆధిపత్యం ప్రదర్శించరాదని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ అభిప్రాయపడ్డారు. కరోనా అంతానికి సమయం దగ్గరపడ్డప్పటికీ.. ఆ దిశగా వెళుతున్న మార్గమే కొంత అనుమానాస్పదంగా ఉందన్నారు. పరోక్షంగా పేద దేశాలకు టీకా అందుబాటులోకి రావడంపై ఉన్న సందేహాలను వ్యక్తం చేశారు. ఈ మహమ్మారి కాలం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచితో పాటు చెడునూ వెలుగులోకి తెచ్చిందన్నారు. ఈ కష్టకాలంలో ప్రజల నిబద్ధత, త్యాగం, శాస్త్ర విజ్ఞాన శక్తి, మనసులను కదలించిన సంఘీభావాలు అందరికీ స్ఫూర్తిగా నిలిస్తే.. స్వార్థం, విభజన, పరస్పర నిందారోపణలు కలచివేశాయన్నారు. మహమ్మారిపై ఐరాస సాధారణ సభ నిర్వహించిన తొలి ఉన్నతస్థాయి సమావేశంలో అధనామ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పేదరికం, ఆకలి, అసమానత, పర్యావరణ మార్పుల వంటి శాశ్వత సమస్యలకు ఎలాంటి వ్యాక్సిన్ పరిష్కారం చూపలేదని అధనామ్ వ్యాఖ్యానించారు. మహమ్మారి కాలం ముగియగానే ప్రతిదేశం ఈ సవాళ్లపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉత్పత్తి, వినియోగం విషయంలో ఇప్పటి వరకు కొనసాగిన ఏకచ్ఛత్రాధిపత్యం, ప్రకృతి సమతుల్యతను కాపాడడం పట్ల ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరి, బెదిరింపులు, టీకా పంపిణీ కోసం డబ్ల్యూ హెచ్‌వో ఏసీటీ-ఆక్సిలరేటర్ కార్యక్రమానికి మరికొన్ని నిధులు అవసరమని.. లేదంటే ఓ ఉన్నత లక్ష్యం నీరుగారిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణం4.3 బిలియన్ డాలర్లు అవసరం ఉండగా.. 2021లో మరో 23.9 బిలియన్ డాలర్లు అవసరమని తెలిపారు. మహమ్మారి వెలుగులోకి వచ్చిన తర్వాత జీ20 దేశాలు ప్రకటించిన ఉద్దీపన ప్యాకేజీల్లో ఈ మొత్తం కేవలం 0.005 శాతమేనని తెలిపారు.

పోలవరానికి రూ.2,234.28 కోట్లు విడుదల

ఒకట్రెండు రోజుల్లో జమ చేయనుంది. కాగా 3, 4 రోజుల్లో నిధులు ఏపీ ప్రభుత్వ ఖాతాలో జమ కానున్నాయి . ఇప్పటివరకు రూ.8,507 కోట్లు విడుదల చేసిన కేంద్రం.. ఇంకా రూ.1788 కోట్లు విడుదల చేయాల్సి ఉంది.

వ్యర్థం పై యుద్ధం కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలి

మండల స్థాయిలో, ప్రజా ప్రతినిధులు , అధికారులు, ఎన్.జి.ఒ.లతో సమావేశం జరిపి ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. 9వ తేదీన గ్రామ పంచాయతీ స్థాయిలో సమావేశం మరియు ర్యాలీ జరుపుతారని అన్నారు. 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు గ్రామ పంచాయతీలను వ్యర్థ రహిత గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ ఈ.నాగలక్ష్మి పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

శాతం అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తున్న తరుణంలో గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి గా పనిచేసి పుత్ర వాత్సల్యంతో అనేక రకాల అక్రమాలకు పాల్పడి న చంద్రబాబు ఏమి చేయాలో తెలియక ప్రజల కు అందించే సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారని అన్నారు. ప్రతీ పేదవాడికి ఇల్లు ఉండాలనే సంకల్పంతో ఇల్లు పట్టాలు ఇచ్చేందు ప్రణాళికలు చేస్తే పేదలకు అందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుంటే చంద్రబాబు నాయుడు వారి అనుచరులు దానిని కూడా రాజకీయం చేసి ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్న చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాగే విశాఖలో 60 గజలలోపు ఇల్లులు నిర్మించుకుంటన్న పేద ప్రజలకు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే మా దృష్టి కి తీసుకురావాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

- డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

- బీసీ కార్పోరేషన్ చైర్పర్సన్ లకు ఘన సత్కారం

మంగళగిరి: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వాటికి విస్తృత ప్రచారం కల్పించి, అన్ని పథకాలు అర్హులకు అందేలా బాధ్యతను తీసుకోవాలని బీసీ కార్పొరేషన్ చైర్పర్సన్ లకు డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ఆత్మకూరు గ్రామ పరిధిలో జాతీయ రహదారి పక్కనున్న సీకే కన్వెన్షన్లో వైఎస్సార్ సీపీ బీసీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం శుక్ర వారం కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా 56 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యారు. అనంతరం ఆయన మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, బొత్స సత్య నారాయణ, శంకరనారాయణ, ఎంపీలు మోపిదేవి వెంకట రమణారావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోరంట్ల మాధవ్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తదితరులతో కలసి మాట్లాడుతూ పదవులు తీసుకున్న నాయకులు బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్ సీపీని బలోపేతం చేయాలని సూచించారు. తద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీలను ప్రభుత్వంలో భాగస్వాములు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదని అన్నారు. బీసీలంటే భారతదేశ సంస్కృతి అని చాటి చెప్పిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అని, ఆయనకు రాష్ట్రంలోని బీసీలంతా అండగా నిలవాలని కోరారు రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లదని పేర్కొన్నారు. తొలుత మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేడ్కర్, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. వారి సేవలను కొనియాడారు. బీసీల ఆత్మీయ సమ్మేళం నిర్వహణకు కృషి చేసిన ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చిల్లపల్లి మోహన్ రావు నారాయణమూర్తి, లేళ్ల అప్పిరెడ్డిని మంత్రులు, ఎంపీలు అభినందించారు. ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, జోగి రమేష్, మధుసూదనయాదవ్, ఆదీప్ రాజ్, విడదల రజిని కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి పలు బీసీ కార్పొరేషన్ల చైర్పర్సన్ లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, పేరాడ తిలక్, పంగ కృష్ణవేణి నాయుడు, చీపురు రాణీ కృష్ణ, రాజాపు హైమావతి అప్పన్న, దుక్క లోకేశ్వర్ రెడ్డిలను సత్కరించారు.

పతాక నిధికి విరాళాలు అందించండి

శ్రీకాకుళం : సాయుధ దళాల పతాక నిధికి విరాళాలు అందించాలని జిల్లాసైనిక సంక్షేమ అధికారి జి.సత్యానందం కోరారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఈ నెల 7వ తేదీన నిర్వహించడం జరుగుతోందన్నారు. సాహసోపేత వీర జవానులకు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూతను అందించుటకు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తోందని అన్నారు. పాకిస్తాన్, చైనాల యుద్ధ సమయంలోనూ, కార్గిల్ పోరాటంలోను, ముంబాయి తాజ్ మహల్ దురాక్రమణ సమయంలోను, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ సైనికుల ధైర్య సహాసాలకు, తెగువకు మరో పేరుగా నిలుస్తుందని ఆయన వివరించారు. ఎంతో మంది సైనికులు దేశ రక్షణకు ప్రాణాలు అర్పించారని ఆయన అన్నారు. ఆయా కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు.

మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 06-12-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 75 పేజీలు : 8 వెల : 1 రూపాయి

దశాబ్దాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతాం

పంచగ్రామాల భూ సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం

- ఎం.పి. విజయసాయిరెడ్డి, మంత్రులు కన్నబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, అవంతి శ్రీనివాస్

విశాఖపట్నం : సింహాచలం పంచగ్రామాల సమస్యపై కమిటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష లో ఎంపీ విజయసాయి రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , అవంతి శ్రీనివాస్, విశాఖ ఇంచార్జ్ మంత్రి , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కూరసాల కన్నబాబు, అనకాపల్లి ఎంపీ సత్యవతి ఎమ్మెల్యే అదీప్ రాజు , విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పలువురు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా ఈ సమస్య ఉంది...దీనికి ఒక పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నాం ఈ కమిటీ సమావేశం అయ్యింది..సానుకూలంగా చర్చలు జరిగాయి విషయం కోర్టు పరిధిలో ఉన్నందున ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటాం త్వరలోనే వారికి తీపి కబురు చెప్తాము దేవాలయం నష్ట పోకుండా, స్థానికులకూ న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం కోర్ట్ కేసును సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తున్నాం దశాబ్దాలుగా ఉన్న సమస్యకు సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మంచి పరిష్కారం చూపుతాం.

మహమ్మారి ముగింపుపై కలలు కనొచ్చు

చాలా కాలం తర్వాత డబ్ల్యూహెచ్‌వో నుంచి తీపి కబురు

జెనీవా: ప్రపంచం ఇక మహమ్మారి విపత్కాలం ముగింపు పై కలలు కనే సమయం ఆసన్న మైందని 'ప్రపంచ ఆరోగ్య సంస్థ'(డబ్ల్యూహెచ్‌వో) తెలిపింది. కరోనాను అరికట్టే వ్యాక్సిన్ల సానుకూల ఫలితాల నేపథ్యంలోనే సంస్థ ఈ ప్రకటన చేసింది. వైరస్ వెలుగులోకి వచ్చిన నాటి నుంచి ప్రతినిత్యం అప్రమత్తత, జాగ్రత్తతో ఉండాలంటూ హెచ్చరిస్తూ వచ్చిన డబ్ల్యూహెచ్‌వో.. సుదీర్ఘ కాలం తర్వాత సానుకూల ప్రకటన చేయడం విశేషం. ఎన్ని ఔషధాలు, వ్యాక్సిన్లు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని పలు అధ్యయనాలు పేర్కొన్నా.. డబ్ల్యూహెచ్‌వో మాత్రం కరోనా కాలం ఇంకా సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో తాజా ప్రకటన యావత్తు ప్రపంచానికి [తరువాయి 2లో..

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి పేదవాడికీ సొంతిల్లు ఉండాలనేది జగన్ సంకల్పం

- రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్న చంద్రబాబు

- వైకాపా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు

విశాఖ నార్త్ : పేదల ప్రజల అభ్యున్నతే లక్ష్యం గా వైయస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు తెలియజేశారు.

శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ సమన్వ యకర్త కె కె రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానా లతో 2019 లో ఆంధ్రప్రదేశ్ లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఇచ్చిన నేటికి హామీల్లో 90 [తరువాయి 2లో..

తక్షణమే విచారణ చేపట్టాలి..

ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై ఆళ్ల నాని ఆగ్రహం

ఘటనపై తక్షణమే నివేదిక ఇవ్వాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు మంత్రి ఆదేశాలు

విజయవాడ: నగరంలోని డోర్నకల్ రోడ్డులో ఉన్న ఫ్యామిలీ హాస్పిటల్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఏపీ డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో వైద్యం అందకపోవడంతో.. పుట్టిన బిడ్డ ప్రాణాలు కోల్పోయిన ఘటనపై మంత్రి వెంటనే స్పందించారు. సత్వరమే ఆసుపత్రికి వెళ్లి ఘటనపై విచారించి తక్షణమే నివేదిక ఇవ్వాలని కృష్ణా జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుహాసినిని మంత్రి ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీలపై ప్రతి రోజు సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మంత్రి ఆళ్ల నాని ఆదేశాలు జారీ చేశారు. బిడ్డను కోల్పోయిన నిండు గర్భిణీ కుటుంబ సభ్యుల నుండి వివరాలు తెలుసుకుని పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను మంత్రి ఆళ్ల నాని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు, గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఆసుపత్రి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలన్నారు. రోగులకు వైద్యం అందించే విషయంలో హాస్పిటల్ యాజమాన్యం పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

ఘర్షణ కోసమే అసెంబ్లీకి వచ్చారు

రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి : టీడీపీ సభ్యులు కేవలం ఘర్షణ కోసమే అసెంబ్లీకి వచ్చారని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి శనివారం బొత్స మీడియాతో మాట్లాడారు.' ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. సభా సంప్రదాయాలకు విలువ ఇవ్వకుండా అసెంబ్లీలో స్పీకర్‌ను, మండలిలో ఛైర్మన్‌ను చుట్టుముట్టారు. సభా నియమాలు పాటించకుండా బాబు పోడియం వద్ద బైఠాయించారు. స్పీకర్‌ను బెదిరించేలా అనుచితంగా మాట్లాడారు. స్పీకర్‌పై చంద్రబాబు వ్యక్తిగత దూషణలకు దిగి సభను అపహాస్యం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని వివరించాం. 5కోట్ల 65లక్షల మంది లబ్ధిదారులకు రూ.67వేల కోట్లు ఖర్చు చేశాం. ఏడాదిన్నర పాలనలో చేసిన సంక్షేమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లెక్కలతో సహా చూపించారు. పోలవరం ఎత్తుపై ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. అసెంబ్లీ సాక్షిగా పోలవరం ఎత్తును ఒక్క సెం.మీ కూడా తగ్గించలేదని సీఎం చెప్పారని' బొత్స తెలిపారు.

పోలవరానికి రూ.2,234.28 కోట్లు విడుదల

అమరావతి : పోలవరం ప్రాజెక్టు కోసం రూ.2,234.28 కోట్లను నాబార్డు శుక్రవారం జాతీయ జల వనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ)కు విడుదల చేసింది. ప్రాజెక్టు పనులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చు రీయింబర్స్‌మెంట్ కింద ఎన్‌డబ్ల్యూడీఏ ఆ మొత్తాన్ని విడుదల చేయనుంది. పోలవరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రత్యేక ఖాతాలో [తరువాయి 2లో..

వ్యర్థం పై యుద్ధం కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలి

- జెడ్పి సీఈఓ నాగార్జున సాగర్

- ఈ నెల 7న వర్క్‌షాపు, ర్యాలీ

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యర్థం పై యుద్ధం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) నాగార్జున సాగర్ పిలుపునిచ్చారు. శనివారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఈ కార్యక్రమం అమలు, నిర్వహణపై ఆయన, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ కుమారి తో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మనం మన పరిశుభ్రత కార్యక్రమం (ఎం.ఎం.పి.ఎస్) రెండవ దశలో భాగంగా జిల్లా లోని 35 మండలాల్లో ఎంపిక చేసిన 153 గ్రామ పంచాయతీలను ఒ.డిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా 15 రోజుల పాటు (7-12-2020 నుంచి 21-12-2020 వరకు) పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ నేతృత్వంలో జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల్లో పారిశుద్ధ్యం పై సంపూర్ణ అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సమన్వయంతో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వ్యర్థం పై యుద్ధం%ఉనబశ%బీ చేసేందుకు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి యాజమాన్య సంస్థ, గ్రామీణ నీటి వ్యవస్థ, వైద్య ఆరోగ్య, విద్య, వ్యవసాయ శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు డివిజనల్ పంచాయతీ అధికారులు, అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. సంబందిత శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు ఎం.పి.డి.వో.లు, తమ పరిధిలోని గ్రామీణ స్థాయి సిబ్బంది చేత పరిశుభ్రత, ఆరోగ్యం మెరుగు పరచడం పై ప్రజల్లో సంపూర్ణ అవగాహన తీసుకురావాలన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 7న పక్షోత్సవాల పై వర్క్‌షాపు, ర్యాలీ మనం - మన పరిశు పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా. ఈ నెల 7వ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు , అధికారులు, ఎన్.జి.ఒ.లతో వర్క్‌షాపు నిర్వహిస్తామని తెలిపారు.

అన్ని అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జెడ్పి సీ.ఈ.ఓ పేర్కొన్నారు. 8వ తేదిన [తరువాయి 2లో..

విజయభాను

సంపాదకీయం

చిత్తశుద్ధితో కాలుష్య నియంత్రణ

కరోనా వైరస్ మరో దఫా ఈ చలి కాలంలో విజృంభిస్తుందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనికి వాయు కాలుష్యం కూడా హేతువుగా ఉంటుందన్నది మరింత ఆందోళన కలిగిస్తున్నది. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వాయుకాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొవిడ్ కేసులు పెరుగనున్నట్లు శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు. ఏటా వాయు కాలుష్య సమస్య పెరుగుతూ శ్వాసకోశ వ్యాధి పీడితులకు కరోనా వైరస్ సోకితే అది అత్యంత ప్రమాదకారిగా పరిణమిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ ఉన్నది. ఇటీవల ఢిల్లీలోని ఎయిమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధనలో చలికాలంలో శ్వాసకోస వ్యాధులతో ఆస్పత్రులకు వచ్చే చిన్న పిల్లల సంఖ్య ఏటా పెరుగుతోందని తేలటం గమనార్హం. దేశంలో అన్ని రాష్ట్రాల్లో వాయు కాలుష్య పరిస్థితి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే ఎన్నో రెట్లు హీనంగా ఉన్నట్లు ప్రపంచ ప్రఖ్యాత వైద్య విజ్ఞాన పత్రిక లాన్సెట్ 2017లో తన పరిశోధన పత్రంలో తెలిపింది. ఆ పత్రం ప్రకారం.. దేశవ్యాప్తంగా ఒక్క ఏడాదిలోనే 12.5 లక్షలమంది వాయు కాలుష్యానికి బలయ్యారు. కాలుష్య మరణాలు ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్లో అత్యధికంగా ఉన్నాయని తెలియజేసింది. చికాగో విశ్వవిద్యాలయ నివేదిక ప్రకారం భారతీయ పౌరుని సగటు ఆయుర్దాయం దీర్ఘ కాలం పాటు కాలుష్యానికి గురి కావటం వలన నాలుగేండ్లు తగ్గుతున్నదని తేలింది. గత అక్టోబర్ నెలలో అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ప్రకారం 2019లో వాయు కాలుష్య మృతుల సంఖ్య 17లక్షలకు చేరుకున్నది. గత నవంబర్‌లో బ్యాంక్ ఆఫ్ అమెరికా వెలువరించిన తాజా నివేదికలో ప్యారిస్ ఒప్పందంలో పేర్కొన్న కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోలేకపోయిన ప్రపంచ పది నగరాల్లో మనదేశంలో తొమ్మిది ఉన్నాయని పేర్కొన్నది. ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, శబ్ద కాలుష్యంలో భారతదేశం అత్యంత అధ్వాన్నంగా ఉన్నదని తెలిపింది. ఇటీవలికాలంలో చైనా ప్రభుత్వం తీసుకున్న కాలుష్య నివారణ చర్యల వలన ఈ ఐదు ఆరు ఏండ్లలోనే కాలుష్య తీవ్రత 30 శాతం తగ్గింది. ఒకప్పుడు ఢిల్లీ కంటే అధ్వానంగా ఉన్న బీజింగ్ మెక్సికో నగరాలు ఇప్పుడు ఎంతో మెరుగుపడ్డాయని తెలుస్తున్నది.దేశంలో మొత్తం వాయు కాలుష్యంలో 51శాతం పారిశ్రామిక కాలుష్యం, 27శాతం వాహన కాలుష్యం, 17 శాతం వ్యవసాయ వ్యర్థాల దహనం, ఐదు శాతం బాణసంచా కాల్చడం లాంటివి ముఖ్యమైనవి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాబితా ప్రకారమే 65 రకాల ప్రమాదకర, అతి ప్రమాదకర పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమలు వెదజల్లే రసాయన వాయు, నీటి కాలుష్యాల వలన వ్యవసాయ భూమి పనికిరాకుండా పోతున్నది. దేశంలో ఐఎల్‌ఓ అంచనా ప్రకా రం.. ఏటా వృత్తి సంబంధిత వ్యాధుల వలన 4.5 లక్షల మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు.భారత ప్రభుత్వం నాలుగు దశాబ్దాల క్రితమే 1981లో వాయు కాలుష్య నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ తర్వాత కాలంలో అనేక కాలుష్యసంబంధిత చట్టాలు వచ్చాయి. ఎన్ని చట్టాలు చేసినా కాలుష్యం తగ్గిన సూచనలు కనిపించటం లేదు. పైగా 2020 పర్యావరణ పనితీరు సూచికలో ప్రపంచంలోని 180 దేశాలలో భారతదేశం 168వ స్థానంలో ఉందని ఏల్, కొలంబియా విశ్వవిద్యాలయాల పరిశోధకులు తెలుపటం గమనించదగినది మన పర్యావరణ చట్టాలు పేలవంగా అమలు జరగడానికి కారణాలు అనేకం. పాలకుల్లో లోపించిన చిత్తశుద్ధి, అవినీతి, బంధుప్రీతి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కాలుష్య నియంత్రణ ఆశించిన స్థాయిలో ఉండాలంటే.. ప్రభుత్వ జోక్యం లేని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి. చట్టాలను ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. ఈ చర్యలన్నీ ప్రభుత్వం అమలు చేసినప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు వస్తాయి.

ఘనంగా 'ఆళ్ల' జన్మదిన వేడుకలు



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనకాపల్లి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పుట్టిన రోజు సందర్భంగా ఆయన నివాస గృహానికి విచ్చేసి పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల సమక్షంలో నాగేశ్వరావు కెక కట చెసి అందరికి అందజేశారు. శుబాకాంక్షలు తెలిపిన వారిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్సి దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ అద్యక్ష కార్య దర్సులు జానకిరామరాజు, సూరి శెట్టి రమణ అప్పారావు, జాజుల రమేష్, కొణతాల భాస్కర్, పొలమరశెట్టి మురళీ, గైపూరి రాజు, ఆడారి సూరిఅప్పారావు, పీడీ గాంధీ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో...

ఆళ్ల నాగేశ్వరరావు యూత్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్య వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుంది

అచ్యుతాపురం : విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో అంశాలతోపాటు కాలాను గుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సాంకేతికత ఉపయోగ పడుతుందని డాక్టర్ పి చిట్టిబాబు అన్నారు . శనివారం స్థానిక కైట్స్ డిగ్రీ కళాశాలలో విద్య - నైతిక విద్య - సాంకేతిక విద్య అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కైట్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ఆడారి అప్పలనాయుడు , డైరెక్టర్లు వి ప్రసాద్ , ఎ సన్యాసిరావు , ఎస్ నాగేశ్వరరావు , కళాశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ని
మర్యాదపూర్వకంగా కలిసిన తిప్పల వంశీరెడ్డి

గాజువాక: ఉత్తరాంధ్ర సోషల్ మీడియా సమావేశం కి విశాఖపట్నం చేరుకున్న రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ని విశాఖ విమానాశ్రయంలో మార్యాదపూర్వకంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు తిప్పల వంశీ రెడ్డి కలిసి స్వాగతం పలికారు. వంశీరెడ్డి వెంట వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర, వైకాపా నాయకులు బీశెట్టి గణేష్, జాన్ ప్రసాద్, గిరి తదితరులు ఉన్నారు.

64వ వార్డు కొత్త దిబ్బపాలెం లో
పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక : జీవీఎంసీ 64వ వార్డ్ కొత్త దిబ్బపాలెం గ్రామం లో వార్డ్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ధర్మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు పన్నెండు లక్షలు (12,00,000) రూపాయలు వ్యయం తో వాకింగ్ ట్రాక్. ప్రహరీ గోడ, పలు అభివృద్ధి పనులు కు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , గాజువాక జోనల్ కమీషనర్ శ్రీధర్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర ద్వారా గ్రహించిన సమ స్యలు అన్ని పరిష్కరించడం జరిగిందని, ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి సంవత్సరం ఆరు నెలలుగా చేస్తూ సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలు అభిమానం పొందుతున్నారని దేశ చరిత్రలో ఏ ముఖ్య మంత్రి చేయలేని విధంగా సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నోల్లి పోలయ్య, కదిరి తాతారావు, భోలోక రాజు, సత్యానందం, తాతారావు, గంటి పిల్లి అప్పలస్వామి, నొల్లి స్వామి, కదిరి సత్య రావు, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యదేవుడ్ని దర్శించిన ఏపి స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని శనివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ ఆర్.శ్రీనివాసరావు కుటుంబ సమేతముగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా తెలుగు సాంస్కృతిక మహోత్సవం

విశాఖపట్నం : తెలుగు సంస్కృతి మహోత్సవం 2020 ఏపీ స్టేట్ కల్చరల్ సొసైటీ అవే రే నైస్ సొసైటీ సంస్థ నిర్వాహక ' అధ్యక్షులు డాక్టర్ గణ గళ్ళ విజయ్ కుమార్ తెలుగు వాడు సత్తా ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని అదే జరగాలని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ పి అశోక్ కుమార్ అన్నారు తెలుగు సాంస్కృతిక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

విద్యావేత్తలు కళాకారులు న్యాయవాదులు వైద్యం నిపుణులు వ్యక్తులు అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య సంయుక్తంగా నిర్వహిస్తున్న టువంటి తెలుగు సాంస్కృతిక మహోత్సవం 20 20 పేరట మెగా కల్చరల్ ఈవెంట్ కళాభారతి ఆడిటోరియం మద్దిలపాలెం వద్ద జరిగింది 47 జిల్లాలో8 రాష్ట్రాలు 2 విదేశాల నుంచి తెలుగు ప్రతిభావంతులైన ఈ కార్యక్రమాల్లో హాజరయ్యారు 18 మహోత్సవం అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు నిర్మాత ఎం వి వి సత్యనారాయణ మరియు సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జిఎస్ఎన్ రాజు కేజీహెచ్ ఆర్తోపెడిక్ డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ పి అశోక్ కుమార్ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు ప్రముఖ సినీనటులు ప్రసన్న కుమార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావు శాసనసభ్యురాలు పిన్నింటి వరలక్ష్మి జీవీఎంసీ జూన్4 మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ వన్ పొందూరు సింహాచలం ఆల్ ఇండియా బి సి ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వరరావు. యాత సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పిల్లి సుజాత.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి నూకరాజు. .%జ% ఫిలిం నిర్మాత వాసు పిల్లి దానయ్య. కొండ్రు రాజు , దుబాయ్ శీను. కాంట్రాక్టర్ ప్రకాష్. వాసు పిల్లి దాసు . కరెడ్ల నూకరాజు. కోసేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్ల పరిస్థితిని గుర్తించరా...!

- జగన్,చంద్రబాబు లు వ్యక్తిగత ప్రయోజనాలకై ఆరాటపడుతున్నారు
- ఏపీ బీజేజేపి అధికారిక స్పోక్స్ పర్సన్ సుహాసిని ఆనంద్

విశాఖపట్నం: అసెంబ్లీ లో ఒకరికొకరు దూషించుకోవడం మాని ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని

ఏపీ బీజేజేపి అధికారిక స్పోక్స్ పర్సన్ సుహాసిని అన్నారు..అధిష్టానం పిలుపు మేరకు శనివారం నగరంలో అద్వానంగా ఉన్న రోడ్లపై ఎంవీపీ, టిటిడి కళ్యాణమండపం జంక్షన్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ లో రాష్ట్రంలో అద్వానంగా రోడ్ల మరమ్మత్తుకై వినియోగించాలని డిమాండ్ చేశారు..అనంతరం రాష్ట్ర బిజెవైఎమ్ అధ్యక్షులు సురేంద్రమోహన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒక్కొక్కటిగా విజయ ఢంకా మ్రోగిస్తూ ప్రజల పార్టీగా ముద్ర వేసుకొందని అన్నారు..రాష్ట్ర అభివృద్ధి ఏ పార్టీ వలన సాధ్యం కాదని అది బీజేపీ తోనే సాధ్యం అవుతుందని అన్నారు..రాష్ట్రం లో ఉన్న రోడ్ల దుస్థితి బట్టి వైసీపీ ప్రభుత్వం పరిపాలన అంచనా వేయవచ్చని అన్నారు...ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాటూరి రవీంద్ర ,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

పిల్లల కేంద్రబిందువుగా నాడు-నేడు పథక ప్రణాళికలు రూపొందించాలి

విశాఖపట్నం :- రాబోయే ఫిబ్రవరి2021నెల నుండి పాఠశాలల్లో ప్రారంభమయ్యే నాడు-నేడు పదకపు ప్రణాళికలు, పిల్లలు కేంద్రబిందువుగా రూపొందించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన కార్పోరేషన్ ప్రదానోపాధ్యులకు, ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం నాడు వి.ఎం.ఆర్.డి.ఏ. చిల్డ్రన్ ఎరేనా థియేటర్లో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావుతో కలసి విద్యాశాఖపై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాబోయే ఫిబ్రవరి2021 నెలలో జివిఎంసి పాఠశాలలో ప్రారంభమయ్యే నాడు-నేడు పథకంలోని పనులు చేపట్టడానికి, పిల్లల కేంద్రబిందువుగా చేసుకొని ప్రణాళికలు రూపొందించాలని ప్రదానోపాధ్యులను, ఉపాధ్యాయులను కోరారు. నాడు-నేడు పథకంలో ప్రధాన భాగాస్వామ్యులైన తల్లిదండ్రుల కమిటీలకు విద్యార్థులకు అవసరమయ్యే విధంగా నూతన ప్రణాళికలు రూపొందించడంపై అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా సిటీ ప్రాజెక్టు క్రింద 50స్కూళ్ళలో పలు అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. నాడు-నేడు పథకంలో చేపడుతున్న పనులు, సాధారణ ఇంజినీరింగు పనులుగా సిమెంటు, ఇసుక, ఇటుక పనులు వలే కాకుండా, సృజన తో కూడిన పనులుగా చేపట్టాలని సృజన పేర్కొన్నారు. బాల (బిల్డింగ్ ఏజ్ ఎ లెర్నింగ్ ఎయిడ్) విధానంలో ప్రణాళికలు రూపొందాలని, అప్పుడే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలు పోటీని ఎదుర్కొంటాయని సూచించారు. పిల్లలు సామాజిక వికాసాభివృద్ధికి పాఠశాలలు ఒక స్ప్రింగు బోర్డువలె తోడ్పాటునందించాలని, దైనందిక జీవనంలో మంచి అలవాట్లు అయిన ప్లాస్టిక్ వినియోగ నిషేధం, చెత్తను వేరు చేసి, పారిశుద్ధ్య కార్మికుడికి అందించడం, ఆరుబయట మలమూత్ర విసర్జన చేయకుండా ఉండటం వంటి అలవాట్లు విద్యార్థులకూ, ఉపాధ్యాయులు నేర్పించాలని కోరారు. పాఠశాలలు ప్రస్తుతం ప్రారంబమైనందున, పాఠ్యబోధనా ప్రణాళికలను తయారు చేసి, వచ్చే శనివారంలోగా ప్రధాన కార్యాలయానికి సమర్పించాలని ప్రదానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థుల మానసిక వికాసాభివృద్ధికి గాను క్రీడా పోటీల నిర్వహణ, స్టడీ టూర్ వంటివి రాబోతున్న కాలంలో నిర్వహిస్తామని వీటిపై తగుసూచనలు ఉపాధ్యాయులు అందించాలని

కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన విద్యాకానుక కిట్లు విద్యార్థులకు అందించేటట్లు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు మాట్లాడుతూ, వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శులు, ప్రతీ పాఠశాలనందు స్వచ్ఛ సర్వేక్షణ్ 2021పై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలన్నారు. విశాఖను స్వచ్ఛ సర్వేక్షణ్ లో మూడవ ర్యాంకు లోపు ర్యాంకు సాధించడానికిగాను విద్యార్థులకు అవగాహన కల్పించాలని యాప్ ను వినియోగించడం, 7 ప్రశ్నలపై అవగాహన కల్పించడం, ర్యాలీలు నిర్వహించడం వంటివి పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ద్వారా చేపట్టాలన్నారు. ప్రతీరోజూ డైరీ నిర్వహణ, రిజిస్టర్లను నిర్వహించడం వంటివి చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. విద్యార్థుల డ్రాపౌట్స్ జాబితా చేతిలో పట్టుకొని తల్లిదండ్రుల వద్దకు వెళ్లి విద్య ఆవశ్యకతను వివరించి పాఠశాలలో చేర్చడానికి తగుచర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జివిఎంసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రోసెసింగు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల ఇంటర్వ్యూలు పారదర్శకంగా జరగాలి

గిరిజన సంఘం & ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య డిమాండ్

పాడేరు : ఆశా వర్కర్ల ఇంటర్వ్యూలను పారదర్శకంగా జరగాలని , గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. ఎస్ పోతురాజు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం పాడేరు ఐటీడీఏ లో ఆశ వర్కర్ల ఇంటర్వ్యూలలో 11 మండ లాల, 33 పిఎచ్సి లకు సంబంధించి, 415 పోస్టులుంటే, 1200 మంది దర ఖాస్తులు చేసుకొనరని అన్నారు. వారందరికి ఇంటర్వ్యూ ఉందని అందరినీ పాడేరు ఐటీడీఏలో ఇంటర్వ్యూ లకు రావాలని పిలిపించి, ఒక్క పోస్టుకు ఒక్కరు మాత్రమే అప్లై చేసి ఉంటే, వారికి ఒక్కరికి మాత్రమే ఇంటర్వ్యూ జరుగుతుందని,అన్నారు. అదే ఒక పోస్టుకు ఇద్దరు ముగ్గురు గాని అప్లై చేసి ఉంటే, మీ పరిధిలో ఉన్న ఆసుపత్రి దగ్గర మీకు ఇంటర్వ్యూలు ఉంటుందని, వెనకకు పంపించడంతో, వారందరూ కూడా చాలా ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. అధికారులు ముందస్తు సరైన సమాచారం, ఇవ్వకపోవడం వల్ల ఆశా కౌన్సిలింగ్ వచ్చినటువంటి అభ్యర్థులు చంటి పిల్లలతో వచ్చి నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని,అన్నారు.ఆశ అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో అధికారులు పూర్తిగా తప్పిదం చేస్తున్నారని, ఇలా చేయడం వల్ల పలు అనుమానాలతో ఆశా అభ్యర్థులు వెనుదిరిగి ఇంటికి వెళ్ళిపోవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మిగతా వారికి ఇంటర్వ్యూ ఎప్పుడు ఉంటుందో లేదో కూడా అధికారులు చెప్పే పరిస్థితిలో లేరని తక్షణమే పాడేరు ఐటిడిఎ పివో జోక్యం చేసుకొని, ఆశ పోస్టులకు ఆన్ లైన్ చేసుకున్న అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య పాడేరు నాయకులు పొత్రోంగి రత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టి

ప్రజల ప్రాణాలను కాపాడండి

బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు

అచ్యుతాపురం : గోతులు పడిన రోడ్లుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు (బిజెపి నాయుడు) డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు అచ్యుతాపురం - గాజువాక వెళ్లే ప్రధాన రహదారిలో గోతులు వద్ద బిజెపి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయుడు మాట్లాడుతూ అచ్యుతాపురం - గాజువాక అలాగే అచ్యుతాపురం - అనకాపల్లి వెళ్లే ప్రధాన రహదారులు పరిస్థితి గోతులు పడి దారుణాతి దారుణంగా ఉన్నాయన్నారు . ప్రస్తుత రోడ్లు పరిస్థితులు భయానకంగా మారి ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాజాన రాజు , కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరాం, రాజాన రామ మోహన్, పల్లి రాజుబాబు, షేక్ ఇబ్రహీం భాష, మేరుగు కాసుబాబు, దేశంశెట్టీ కాసుబాబు, భీముని జోగినాయుడు, పీలా శ్రీను, కూంద్రపు సత్తిబాబు, జి.సత్యనారాయణ, దొడ్డి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో...

అహర్నిశలు శ్రమిస్తోన్న 'విల్లూరి'

పేద ప్రజల నుంచి అభినందనల వెల్లువ..

విశాఖపట్నం : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కరరావు అహర్నిశలు శ్రమిస్తున్నారు. స్థానికంగా ఏ ప్రజా సమస్య తన దృష్టికి వచ్చినా.. త్వరితగతిన పరిష్కరించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అదే రీతిలో.. విశాఖ దక్షిణ నియోజకవర్గం, 35వ వార్డు గాజుల వీధిలో.. యూజీడీ సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజల నుంచి అభినందనలు అందుకున్నారు. యూజీడీ నుంచి తీవ్ర దుర్గంధం వెలువడు తుండంతో.. స్థానిక గాజుల వీధిలో ఉంటున్న పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దుర్గంధం దాటికి ఇళ్లలో ఉండలేక తీవ్ర వేదనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న విల్లూరి భాస్కర రావు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి యూజీడీ సమస్యను వెంటనే పరిష్కరించాలి. దీంతో స్థానికుల నుంచి పెద్దఎత్తున హర్షం వ్యక్తమైంది. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చేస్తున్న శ్రమను చూసి వారంతా ఆయనను అభినందించారు.

కార్తీకమాసం సందర్భంగా

ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఆలయంలో ఉత్సవాలు

- ప్రజలందరూ భక్తిభావంతో మెలగాలి
- అన్నదానం నిమిత్తం బియ్యం వితరణ చేసిన కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కందుల నాగరాజు

విశాఖపట్నం : కార్తీక మాసం సందర్భంగా వెంకటేశ్వర మెట్ట మీద గల గౌరీ పరమేశ్వరుల ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శివ భక్తుడు, సేవా తత్పరుడు, 32వ వార్డ్ వైస్సార్సీపీ నాయకుడు కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కందుల నాగరాజు అన్న దానం నిమిత్తం బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లా డుతూ ప్రజలందరూ భక్తి భావంతో మెల గాలని సూచించారు. కోవిడ్ ముప్పు ఇంకా తొలగనందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నాగరాజు వెంట ట్రస్ట్ సభ్యులు కొట్నాల రమేష్, నీలబాబు, విజయ, జానకి తదిరులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు.

ఘనంగా జేసీ రామకృష్ణ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం : ప్రముఖ న్యాయవాది, సామాజిక నాయకులు జె సి రామకృష్ణ గారి జన్మ దిన వేడుకలు రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామం లో తన నివాసం వద్ద ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు అనకాపల్లి కోర్టు న్యాయవాదులు తట్టా పెంటయ్య నాయుడు,కే.జయరాజు యల మంచిలి కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీ, న్యాయవాది పి.వి.రమణ, ఏసిటి ఛైర్మన్ మరియు న్యాయవాది కే.దుర్గ ప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జె సి ఆర్ లా చాంబర్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు మాజీ సర్పంచ్ లు నానేపల్లి సాయి వరప్రసాద్,నానేపల్లినాగమణి కృష్ణ, వైస్ ప్రెసిడెంటు కన్నం వెంకట రావు, మాజీ ఎంపీటీసీలు కన్నం మోహనరావు, జల్లూరి చంద్రరావు మరియు దళిత బహుజన నాయకుడు నాయకులు పండూరి దుర్గ రావు గార్లు మాట్లాడుతూ తన వృత్తి పై పట్టు,నైపుణ్యత సాధించి సామాజిక విశ్లేషణ అవగాహనతో కూడిన ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని,బాధితులకు తగిన న్యాయ సహాయం అందేలా చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకట రమణ బాబు,మూల నాగేశ్వరరావు,కోట నాయుడు, సూరిసెట్టి సూర్యనారాయణ, పప్పల సూర్య నారాయణ, నాగర్జున, జల్లూరి రామకృష్ణ, జి.జగదీష్,చేపల రాము, గారా లోవరాజు తదితరులు పాల్గొని ఆర్ కేకి అభినందనలు తెలియజేశారు.

సమరసతసేవా ఫౌండేషన్ లో మండల సమావేశం

పరవాడ : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల సమావేశం రావాడ పంచాయతీ ధర్మా రాయుడు పేట గ్రామం రామాలయం లలో జరిగింది. రాబోయే మేలు కొలుపు గురించి అన్ని గ్రామాల్లో జరగాలని, డిసెంబర్ ఏడో తేదీన ఉప డివిజన్ మండలం సమావేశం డిసెంబర్ ఏడో తేదీ సోమవారం అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హరి హర పంచాయతన దివ్యక్షేత్రం దేవాలయంలో సమావేశం జరుగును. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు, ఉప మండల సభ్యులు, గ్రామ కన్వీనర్లు, క్రియాశీల కార్యకర్తలు రావాలని చుక్క సన్యాసిరావు కోరారు. ధనుర్మాసంలో మేలుకొలుపులు, సామూహిక హారతులు, భజనలు అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలు సభ్యులు పాల్గొని కార్య క్రమాన్ని నిర్వహించాలని మల్లెమడుగుల నాగ పేట రాజు గారు సూచించారు. ఈ కార్య క్రమంలో మోటూరు సన్యాసినాయుడు, సహ కన్వీనర్ దాలిపోయిన సంజీవరావు, పరవాడ ఉప మండల సహ కన్వీనర్ పైలా శ్రీను, తోటరాము, కావలి మణీ బాబు, కావలి రమేష్, మోటూరు శ్రీను, ధర్మ ప్రచార వెన్నల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి

రూ.1,01,116/-విరాళం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి గుంటూరు కు చెందిన బుంగ.దేవ నందిని రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీ తో ఫిబ్రవరి 11వ తేదీన బుంగ.దేవ నందిని పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

పాత గాజువాక జంక్షన్ లో 'రాస్తా రోకో"

గాజువాక : రైతులకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ లో రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ పోలీసులతో దాడులకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో శనివారం పాత గాజువాక జంక్షన్ లో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు జి సుబ్బారావు మాట్లాడుతూ.. శాంతియుతంగా తన సమస్యలు పరిష్కారం చేయాలని ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తుంటే మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలకు అనుగుణంగా సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నట్లు అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

లేదంటే దేశవ్యాప్తంగా సీఐటీయూ రైతులకు సంఘీభావంగా పోరాటాలు, ఆందోళన లను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి డి రమణ, ఏ లోకేష్ కిరీటం సంతోషం, లక్ష్మి, కె.వి.రమణ నాగరాజు అప్పారావు పాల్గొన్నారు.

వృక్షశాస్త్రంలో శాంతిదేవికి వర్సిటీ డాక్టరేట్

ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యా లయం వృక్షశాస్త్ర విభాగ పరిశోధకు రాలు చికిలే శాంతి దేవికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. శనివారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యా లయంలో శాంతి దేవికి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.

విభాగ ఆచార్యులు డి.సంధ్యా దీపిక పర్య వేక్షణలో 'అనాలసిస్ ఆఫ్ వాటర్ టు చెక్ ఇట్స్ ప్రోబబులిటీ ఇన్ టెన్ పంచాయత్స్, ఆఫ్ అనంతగిరి మండల్, విశాఖపట్నం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా శాంతి దేవిని విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

పాడైన రోడ్లను బాగు చేయండి

బీజేపీ నాయకులు ధర్నా

కొయ్యూరు : బీజేపీ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రాష్ట్రంలో ఆధ్వాన్నంగా రోడ్ల పరిస్థితి పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం శనివారం కొయ్యూరు మండలంలోని గింజర్తి చింతలపూడి గ్రామాల మధ్య పాడైపోయిన రోడ్డు వద్ద బిజెపి మండలశాఖ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు పాడైపోయిన రోడ్లపై దృష్టిసారించడం లేదన్నారు. అందువల్ల ప్రజలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా అనేక మంది గుంతల్లో పడి ఆసుపత్రుల పాలవడమే కాక కొన్ని సందర్భాల్లో ప్రాణాలను కూడా పోగొట్టుకోవలసి వస్తుందని అన్నారు. కాకరపాడు చీడిపాలెం, చింతలపూడి బొర్రంపేట మీదుగా చోద్యం రోడ్డు, వైఎన్.పాకలు, నల్లగొండ రోడ్డు, నీలవరం యు.చీడిపాలెం రోడ్డు నేటికి కూడా మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కొంగసింగి కొమ్మిక, బకులూరు ఎర్రదిబ్బలు, బర్రంపేట కొత్త బర్రంపేట రోడ్డు మంజూరు అయినట్లుగానే ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా కొయ్యూరు మంప, కొయ్యూరు రేవళ్లు, జోగింపేట మర్రిపాలెం రోడ్డు మంజూరు అయినట్లుగానే ప్రజలు నిరంతరం రద్దీగా తిరిగే పైన పేర్కొన్న రోడ్లను కూడా వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ నిధుల నుండి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అభ్యర్థి కూడా నూకరాజు, ఎంపిటిసి అభ్యర్థులు దూరి సత్యవతి, మచ్చల మంగతల్లి, ప్రధాన కార్యదర్శి నూకరాజు, యువ మోర్చ అధ్యక్షులు జీవన్కిశోర్, రీమల చంద్రరావు, రీమల సన్యాసిరావు, సుంకరి వీరబాబు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సులపై శిక్షణనివ్వాలి

జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సులపై శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నైపుణ్య అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లభ్యమయ్యే జీడిమామిడి, అనాస, కొబ్బరి తదితర పంటలకు విలువ ఆధారిత శిక్షణను అందించాలని ఆదేశించారు. అదే విధంగా యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ఎంపిక చేయాలని, వారికి నైపుణ్యం అభివృద్ధి చేయాలని తెలిపారు. జేసిబి, ప్రొక్లైనెర్, ఇండస్ట్రియల్ క్రేన్, వెల్డింగ్ తదితర రంగాల్లో సైతం అవకాశాలను, సిఎన్ సి మెషిన్ ఆపరేషన్ లో శిక్షణకు అవకాశాలు పరిశీలించాలని తెలిపారు. అకౌంటింగ్ టాలి కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. గ్రామ సచివాలయాల పశుసంవర్ధక సహాయకులు, సర్వేయర్లు, తదితర పోస్టులకు అవసరమైన కోర్సులు విశ్వవిద్యాలయం లో ప్రవేశ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో యువత మంచి నైపుణ్యం కలిగిన వారుగా ఆవిర్భవించాలని, ఏ రంగంలో నైనా అవలీలగా ప్రవేశించే స్థాయి ఉండాలని ఇందుకు మంచి ప్రామాణిక శిక్షణ కల్పించాలని తెలిపారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ డా.ఎన్.గోవింద రావు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి కోర్సులపై ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో తెలియజేయాలన్నారు. కె.వి.కె. సీనియర్ శాస్త్రవేత్త చిన్నం న్నాయుడు మాట్లాడుతూ, వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మరమ్మత్తులపై శిక్షణను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, సమగ్రగిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శాంతిశ్రీ, మెప్మా పి.డి. కిరణ్ కుమార్, డి.ఐ.సి. జనరల్ మేనేజరు బి.గోపాల కృష్ణ, ఉపాధి కల్పనాధికారి డి.అరుణ, డిఆర్ డిఎ

జెడిఎమ్ సి.హెచ్.రామ్ మోహన్ రావు, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, నెరేడ్ డైరక్టర్ తిరుమల కుమార్, జిల్లా స్కిల్ డెవలెప్ మెంట్ ఆఫీసరు ఎన్.గోవింద రావు, ఛీఫ్ కోచ్ బి.శ్రీనివాస కుమార్, అంబేద్కర్ విశ్వ విద్యాలయ ఎగ్జిక్యూటివ్ మెంబరు రాజేష్, గ్రైనైట్ ఫాక్టరీస్ అసోసియేషన్ అధ్యక్షులు రమాకాంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంత సీతారాంపురం మహిళా పోలీసు సస్పెన్షన్

శ్రీకాకుళం : ఎచ్చెర్ల మండలం సంతసీతారాం పురం మహిళా పోలీసు, గ్రామ సచివాలయ అడ్మిన్ పంచాయతీ కార్యదర్శిని సస్పెన్షన్ చేసినట్లు వార్డు, గ్రామ సచివాలయ, అభివృద్ధి విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతసీతారాం పురం మహిళా పోలీసు విధులకు గైర్హాజరు కావడం జరుగుతుందని విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. కార్యాలయానికి గైర్హాజరు కావడమే కాకుండా ఇంటి వద్ద నుండి బయోమెట్రిక్ హాజరు వేయడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తుండటం జరుగుతుందని, అందుకు అడ్మిన్ పంచాయతీ కార్యదర్శి సహకరిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో నిరూపణ జరగిందన్నారు.

ఇద్దరిపై ఫోర్జరీ కేసుతో సహా విధులకు గైర్హాజరుపై క్రమశిక్షణా చర్యలను చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేసారు. ఇద్దరిని సస్పెన్షన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

గ్రామ సచివాలయ నిర్వహణ పర్యవేక్షణలో అలసత్వం వహించినందుకు గ్రామీణ అభివృద్ధి కార్యనిర్వాహక అధికారి (ఇఓ పిఆర్ డి)కి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని ఆయన పేర్కొన్నారు.

దువ్వాడ వెంకటరమణ సంతాప సభ కు హాజరైన ప్రముఖులు

విశాఖపట్నం : దువ్వాడ వెంకటరమణ సంతాప సభ కు పలువురు ప్రముఖులతో పాటుగా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గున్న టీడీపీ నాయకులు దూరపు వెంకటరమణ అమృతమూర్తికి కుల సంఘాలు ఆమెకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు ఎమ్మెల్సీలు నాగ జగదీశ్వర రావు మరియు ఎమ్మెల్సీ పి.వి మాధవ్ ఎమ్మెల్సీ రఘు వర్మ మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి పల్లా శ్రీనివాసరావు, విష్ణు కుమార్ రాజు, పీలా గోవింద సత్య నారాయణ ఉత్తర ఇన్చార్జి విజయ బాబు తెలుగుదేశం పార్టీ నాయ కులు ఎండి నజీర్ చూడే వెంకట పట్టాభి సనపల పాండురంగారావు జాను బండారు అప్పారావు మధు పోలీస్ అధికారులు డిసిపి క్రైమ్ సురేష్ బాబు ఏసీపీ క్రైమ్ పెంటారావు పలువురు క్రైమ్ సిఐ లు ఎస్సైలు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

86వ వార్డులో ఫేజ్ - 3 పార్కు శంకుస్థాపన

గాజువాక : జీవీఎంసీ 86వ వార్డులో ఫేజ్ -3 పార్కుకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. శని వారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టామని అన్నారు. అందులోభాగంగా 86వ వార్డులో స్థానికులు కోరిక మేరకు పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. సుమారు రు.15లక్షల తో ఈ పనులు జరుగుతాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపా ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషన్ శ్రీధర్, ఏ ఈ , ఇఇ వేణు గోపాల్, వైకాపా నాయకులు డి.ఎస్.రావు, మెడికల్ బాబు, రాజ్ కుమార్ ఆచార్య, గెడ్డాల శ్రీను, సుందర్ రావు, మస్తాన్, సూర్య నారాయణ, విష్ణు, ప్రసాద్, యోహాను. వర్మ, బార్ సాయి, మురళి, చిట్టి దేముడు, పట్నాయక్, నిర్మలమ్మ, పద్మావతి, ఫేస్ -3 కమిటీ, రాజీవ్ నగర్ కమిటీ, రాసాలమ్మ కాలనీ కమిటీ, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ తో సీఐ రెడ్డి శ్రీనివాసరావు మృతి

విశాఖపట్నం : విశాఖ సిటీ వీఆర్ లో ఉన్న సీఐ . రెడ్డి శ్రీనివాసరావు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా శనివారం మృతిచెందారు. 1995వ బ్యాచ్ కు చెందిన ఆయన విశాఖ సిటీలోనే విధులు నిర్వహిస్తుండగా మూడు నెలల క్రితం ఆయనకు స్ట్రోక్ వచ్చింది. సిక్ లీ లోకి వెళ్లిన ఆయన అప్పటి నుంచి చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆయన ఇక్కడి బుచ్చయ్యపేట సమీపంలోని ఓ ఆలయానికి వెళ్లారు. అనంతరం అక్కడే స్పృహ తప్పి పడి పోయారు.

దీంతో అక్కడి వారు స్పందించి తక్షణమే ఆయన్ను అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఆయన ప్రాణాలు విడిచినట్టు సహచర పోలీసు అధికారులు తెలిపారు. 2010లో సీఐగా పదోన్న తి పొందిన ఆయన శ్రీకాకుళం జిల్లా రాజాం, ఆముదాలవలస, విశాఖ సిటీలోని ఎయిర్పోర్ట్, సీసీఎస్ తదితర స్టేషన్లలో పనిచేశారు. స్వతహాగా మంచి వ్యక్తి అయిన ఆయన అందరి తోనూ కలుపుగోలుగా ఉంటారని పోలీసులు చెబు తున్నారు. జిల్లాలోని బంగారు మెట్ట గ్రామా నికి చెందిన ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

కొన్నాళ్లగా విశాఖలోనే నివాస ముంటున్నారు.

వాస్తవానికి సెలవు అనంతరం ఈ నెల 8న తిరిగి ఆయన విధుల్లో చేరాల్సి ఉండగా అంతలోనే మృత్యువు ముంచుకొచ్చిందని ఆయన సహచర సీఐలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

ట్రక్కు వాహన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

పెద్దాపురం : ప్రభుత్వం ఇంటింటికి రేషన్ బియ్యాన్ని అందజేసేందుకు సబ్సిడీపై ఇస్తున్న మినీట్రక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థు లకు శుక్రవారం పెద్దాపురం మండలానికి సంబంధించి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో....

ఎంపిడివో ఏ.రమణారెడ్డి, మోటారు వెహి కిల్ ఇన్స్పెక్టర్ ఎ.వి.వి.నత్యనారాయణ మూర్తి, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ సి.హెచ్. ఎస్.వి. ప్రసాద్, ఈవోపీఆర్డీ హిమ మహేశ్వరి, ఎస్సీ కార్పొ రేషన్ ప్రతినిధి నరేంద్ర ఇంటర్వ్యూలు నిర్వహించారు. పెద్దాపురం మండలంలోని 23 గ్రామాలకు 18 మినీ ట్రక్కుల కోసం132 మంది దరఖాస్తు చేసుకోగా 118 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపిడివో ఎ.రమణారెడ్డి తెలిపారు.

హౌసింగ్ లబ్ధిదారులకు రూ.3.5 కోట్ల బిల్లులు మంజూరు

నాతవరం : నర్సీపట్నం నియోజకవర్గంలో సుమారు 780 మంది హౌసింగ్ లబ్ధిదారులకు రూ.3.5 కోట్ల మేర బిల్లులు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆ శాఖ డిఈ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలనీ ఇళ్లు మంజూరై ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన బిల్లులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నాం

ు. రూ.3.5 కోట్లలో ఇప్పటి వరకు రూ.2 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిందన్నారు.

ఘనంగా తోడపెద్దు అచ్చుపోత మహోత్సవం

అచ్యుతాపురం : మండలంలో భోగాపురం గ్రామంలో లాలం వారి తోడపెద్దు సేవగరిడి సంఘం ఆధ్వర్యంలో వరహా లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో పాలుకొలుపు, అచ్చుపోత మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నూతన తోడపెద్దుకు దాసుడు నమ్మకనక వరప్రసాదరావు సమ క్షములో అచ్చుపోత కార్యక్రమం జరిగింది. భోగాపురం పురవీధుల్లో 12 తోడపెద్దు సేవగరిడలతో ఊరే గింపు నిర్వహించారు. అనంతరం గ్రామ దాసుడు లాలం ఆదిమూర్తి, గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ ధర్మిరెడ్డి నాయుడు బాబు పర్యవేక్షణలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూండ్రపు నాగేశ్వరరావు, కూండ్రపు వెంకటరావు, రాజాన అప్పలనాయుడు, కూండ్రపు తాతబాబు, గండి బాబ్జి, లాలం శ్రీనుబాబు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి లో బీజేపీ విజయోత్సవ సంబరాలు

భీమునిపట్నం : తెలంగాణా జిహెచ్ఎంసి ఎన్నికల ఫలితాల్లో అనూహ్యంగా బీజేపీ 48 సీట్లు సాధించడంతో భీమిలి లో బీజేపీ విజయోత్సవ సంబరాలు 3 వ వార్డు బీజేపీ అధ్యక్షుడు డా.సత్తరవు వాయునందన రావు ఆధ్వర్యంలో భీమిలి జోన్ పరిధిలోని 4 వార్డుల బీజేపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక గంటస్తంభం వద్ద కు ర్యాలీ గా చేరుకుని నినాదాలు చేసి అనంతరం బాణాసంచా కాలచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ బిజేపి ఇంచార్జి ప్రమోద్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పరిపాలన, సిద్ధాంతాలు నచ్చడంతో రెండు తెలుగు రాష్ట్రాలలో బీజేపీ కి ప్రజాదరణ పెరుగుతోందని అన్నారు. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో 4 సీట్లకే పరిమితమైన బీజేపీకి ఇప్పుడు 48 సీట్లు రావడం ప్రజాదరణకు నిదర్శనమని అన్నారు. ఇదే విధంగా మన రాష్ట్రంలో రానున్న స్థానిక ఎన్నికల్లోను, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోనూ బీజేపీ హవా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి మోర్చా మాజీ ఉపాధ్యక్షులు కోడూరు సంజీవరావు, ధోని నాగరాజు, శ్రావణ కుమార్, గనివాడ పార్వతి, యమ్.లీలావతి,కె.పరిమళ, యన్.జనార్దనారావు, బాల సుబ్రహ్మణ్యం, చాగంటి సుబ్బారావు,రాజ్ పురోహిత్ కుమార్, పి.భారత్ కుమార్, కె. రాజారావు, కె. శ్రీనివాస్, గుజ్జు రాము, రవి తేజ సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి దేవాలయం నిర్మాణానికి భూమిపూజ

గాజువాక: 75 వ వార్డు లో గంట్యాడ గురుమూర్తి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి దేవాలయం నిర్మించుటకు భూమిపూజ కార్యక్రమం వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా యువనాయకులు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ తిప్పల దేవన్ రెడ్డి, ముఖ్య అతిధిగా స్టీల్ ప్లాంట్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్) విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పల గురుమూర్తి రెడ్డి, గొండేసి మహేష్ రెడ్డి, పిట్టా రెడ్డి, శ్రీను అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం: జీ వి ఎం సి భీమిలి జోన్ 4వ వార్డు ఉప్పాడ గ్రామంలో శనివారం జరిగిన వాసుపల్లి గురువులు కుమార్తె వివాహానికి మాజిమంత్రి, ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు విచ్చేసి నూతన వధూవరులు అరుణ మరియు అప్పన్న రాజులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, మాజీ సర్పంచ్ లు గరికిన కింగ్, కారి అప్పారావు, మైలపల్లి లక్ష్మణరావు, మైలపల్లి రాము ఇతరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

పిఠాపురం : సమాజంలో జరిగే అనేక విషయాలను ప్రజలకు చేరవేయడమే కాక ఆపద సమయాల్లో సర్వం కోల్పోయిన బాధితులకు తాము అండగా ఉన్నామంటూ ఎర్రబాట యాజ మాన్యంతో పాటు ఆసంస్థ పాత్రి కేయులు భరోసా కల్పించారు. స్థానిక వెలంపేటకు చెందిన బేత లక్ష్మీ దుర్గ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. సమాచారాన్ని తెలుసుకున్న ఎర్రబాట ఎడిటర్ పితాని రాము వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సహాయం అందించాలంటూ స్థానిక విలేఖరి భూషణ్‌కు సూచించారు.దీంతో నిత్యావసర సరుకులను, దుస్తులతో పాటు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రమాదంలో సర్వస్వం కోల్పోయామని తమకు సాయం చేసిన ఎర్రబాట యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విశాఖ వుడా చిల్డ్రన్ ధియేటర్ లో జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశానికి ప్రగతి భారత్ ఫౌండేషన్ సీఈఓ హర్షవర్ధన్‌రెడ్డి తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నర్సీపట్నం వైకాపా సోషల్ మీడియా ఇంచార్జ్ పృధ్వి గుడివాడ తదితరులు.

సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌కు రూ 2 కోట్లు నిధులు మంజూరు

అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఇంజినిరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌కు రూ 2 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, టెక్విప్ సమన్వయకర్త ఆచార్య భాస్కర రెడ్డిలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. టెక్విప్ 2 పథకంలో ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశలకు రూ 7 కోట్లు మంజూరు అయిందని, దీనికి అదనంగా సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌నుకు అదనంగా రూ 2 కోట్లు మంజూరు చేసినట్లు వీసీకి వివరించారు. సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో భాగంగా నానో టెక్నాలజీ సెంటర్, ఫ్యూయల్ సెల్స్ ల్యాబ్‌లను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల నెలకొల్పి పరిశోధనలు జరుపుతోందన్నారు. ఈ నిధులను ఈ పరిశోధన కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా వినియోగిస్తామన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీలో పరిశోధనలకు, ఆవిష్కరణలకు అధిక ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఆచార్యులు, పరిశోధకులు నవ్య, సమాజ ఉపయుక్తంగా పరిశోధనలు, ఆవిష్కరణలు జరపాలన్నారు.ఈ దిశగా వర్సిటీ పరంగా అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. నిధులను ఉపయుక్తంగా నిలుపుకుంటూ పరిశోధన కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేస్తూ నిర్ధేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

శిధిలమైన రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి

భీమునిపట్నం: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు శిధిలమైన రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని ఆనందపురం మండలం మండల కేంద్రంలో వెల్లంకి, వేములవలస, ప్రధాన రహదారులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని, గుంతలను నీటితో నిండిపోయి కొలనుని తలపించే విధంగా ఉన్న దృశ్యాన్ని రోడ్ల పరాకాష్టకు ప్రతీకగా చూపించారు ఆనందపురం మండలంలో వెల్లంకి నుండి అనేక గ్రామాలకు వెళ్లే ప్రధానరహదారులు, వెల్లంకి, వేములవలస,స్టేట్ బ్యాంక్ ప్రక్క నుండి, వెల్లంకి కి, లింక్ రోడ్డు అత్యంత దుస్థితిలో ఉన్నాయి వీటిని తక్షణమే రోడ్ల నిర్మాణం కావాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు నిరసన తెలియజేయడం జరిగింది.

ప్రజా సంక్షేమమే విశాఖ శారదపీఠం లక్ష్యం

కరోనాలో జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం

విశాఖ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర , స్వాత్మానందేంద్ర

పెందుర్తి : ప్రపంచంలో ప్రజలంతా సుబిక్షంగా వుండాలని అందుకోసం లోకకల్యాణార్థం ప్రతి ఏటా శారదాపీఠం అనేక పూజాది కార్యక్రమంలు చేపడుతుందని ఆదే విధంగా అవసరమైన యజ్ఞయాగాదులు నిర్వహిస్తోందని విశాఖ శారదపీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వాత్మానంద్రేంద్రలు అన్నారు. ఈ మేరకు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు తదితర్లు శనివారం స్వామిజీలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు స్వామిజీలు వద్ద పలు అంశాలు ప్రస్తావించారు. కరోనా సమయంలో జర్నలిస్టులు ప్రాణాలకు సైతం తెగించి తమ విధులు నిర్వహించారని శ్రీనుబాబు స్వామిజీ వద్ద ప్రస్తావించారు. అయితే కరోనాలో జర్నలిస్టులు అందించిన సేవలు ప్రశంసనీయమని స్వరూపానందేంద్ర కొనియాడారు. జర్నలిస్టులు పెండింగ్ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్వామీజీలను కోరగా అందుకు వారు సానుకూలంగా స్పందించినట్టు శ్రీనుబాబు చెప్పారు. అంతేకాకుండా సింహాచలం భూ సమస్య పరిష్కరించినట్లయితే పంచ గ్రామ ప్రజలు విశాఖ శారదపీఠానకి కృతజ్ఞతగా వుంటారని శ్రీనుబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త బి వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరు స్వామీజీల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా సింహాద్రినాధుడు జ్ఞాపికను శ్రీనుబాబు స్వామిజీలకు అందచేశారు.

డేటింగ్‌పై నమ్మకం లేదు!

ప్రేమ, పెళ్లి అంశాల్లో తన ఆలోచనా విధానం పూర్తి సంప్రదాయబద్ధంగా ఉంటుందని చెప్పింది ఢిల్లీ సొగసరి కియారా అద్వాణీ. కొత్తతరం అమ్మాయినైనా ప్రేమ విషయంలో ఆధునిక భావాల్ని వంటబట్టించుకోలేదని పేర్కొంది. ఆమె కథానాయికగా నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'ఇందూ కి జవానీ' ఈ నెల 11న ప్రేక్షకులముందుకురానుంది. డేటింగ్ యాప్స్ నేపథ్యంలో నేటితరం యువతీయువకుల ఆలోచనారీతుల్ని ఆవిష్కరిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సినిమా విడుదల సందర్భంగా మాట్లాడిన కియారా అద్వాణీ తనకు డేటింగ్‌పై అస్సలు నమ్మకం లేదని చెప్పింది. 'డేటింగ్ యాప్స్ సంస్కృతిని నేను ఇష్టపడను. పాతకాలంలో మాదిరిగా స్వచ్ఛమైన, నిజాయితీతో కూడిన ప్రేమపట్ల నాకు విశ్వాసం ఉంది. ప్రేమ విషయంలో నేను పాత ఆచారాల్ని నమ్ముతాను. మనసుకు నచ్చిన వ్యక్తిని పెళ్లాడి జీవితాంతం అతనితో కలిసి ఉండాలనుకుంటా' అని చెప్పుకొచ్చింది కియారా అద్వాణీ.

పవర్‌స్టార్-సూపర్‌స్టార్ కలుస్తున్నారా?

ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులు



హైదరాబాద్: దాదాపు మూడేళ్ల విరామం తర్వాత పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ముఖానికి రంగులద్దుకుని ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. తనని మరోసారి వెండితెరపై చూడాలనే ఆశతో ఉన్న సినీ ప్రేమికుల కోరికను మన్నిస్తూ ఆయన వరుస ప్రాజెక్ట్‌లు ఓకే చేసేశారు. మరోవైపు, 'సరిలేరు నీకెవ్వరు'తో ఈ ఏడాది ఆరంభంలోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ప్రస్తుతం 'సర్కారువారి పాట' కోసం సిద్ధమవుతున్నారు. అయితే, పవన్-మహేశ్ కలిసి నటిస్తే చూడాలని ఎంతోకాలం నుంచి అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతోంది.

మహేశ్‌బాబు-పవన్‌కల్యాణ్ కలిసి వెండితెరపై సందడి చేయనున్నారంటూ నెట్టింట్లో వార్తలు వస్తున్నాయి. కాకపోతే, అది పూర్తిస్థాయిలో కాదు కేవలం కొంతసమయం మాత్రమేనట. మహేశ్ కథానాయకుడిగా తెరకెక్కనున్న 'సర్కారువారి పాట'లో పవన్ అతిథిగా కనిపించనున్నారట. పవన్ కేవలం ఐదు నిమిషాలు మాత్రమే స్క్రీన్‌పై మెరవనున్నారట.

ఈ మేరకు పలు పోస్టర్లు, పోస్టులు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నాయి. సదరు వార్తలు చూసిన ఫ్యాన్స్ ఎంతో సంతోషిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నాటి తమ కల నిజమైతే బాగుండని అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. పవన్‌కల్యాణ్ నటించిన 'జల్సా'కు మహేశ్ వాయిస్ ఓవర్ ఇచ్చిన విషయం తెలిసిందే.

బాలయ్య సినిమాకు ఆసక్తికరమైన టైటిల్.. !

బాలయ్య సినిమా చేస్తున్నాడంటే ఆ కథ ఎలా ఉండబోతుంది అని కాదు.. ముందు ఈ సినిమా టైటిల్ ఏంటి అని ఆలోచిస్తుంటారు ఆయన అభిమానులు. ఎందుకంటే నందమూరి బాలయ్య సినిమా అంటే టైటిల్ పై అంత ఆసక్తి ఉంటుంది. ఇప్పుడు కూడా ఈయన చేస్తున్న బోయపాటి సినిమాకు ఎలాంటి టైటిల్ పెట్టబోతున్నారనేది చాలా రోజుల నుంచి వేచి చూస్తున్నారు అభిమానులు. కానీ ఇప్పటి వరకు చెప్పలేదు శ్రీను. ప్రస్తుతానికి వినిపిస్తున్న సమాచారం ప్రకారం అయితే మోనార్క్ అనే టైటిల్ దాదాపు ఫిక్స్ అయిపోయినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో రెండు సినిమాలకు కూడా కమిటయ్యాడు బాలయ్య. అందులో ఒకటి కొత్త దర్శకుడితో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటిస్తుండగా.. బాలయ్య కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. అప్పట్లో మంచు మనోజ్ హీరోగా వచ్చిన ఊ కొడతారా ఉలిక్కిపడతారా సినిమాలో అతిథి పాత్ర చేసిన తర్వాత.. 8 ఏళ్ల గ్యాప్ తీసుకుని మరోసారి కుర్ర హీరో సినిమాలో గెస్ట్ రోల్ చేయబోతున్నాడు బాలకృష్ణ. ఈ సినిమాకు బాలయ్యకు అత్యంత సన్నిహితుడైన శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాత. ఆయన కోసమే నాగ శౌర్య లాంటి కుర్ర హీరో సినిమాలో అతిథి పాత్ర చేయడానికి ఒప్పుకున్నాడు బాలకృష్ణ. ఇదిలా ఉంటే ఈ సినిమాతో పాటు కందిరీగ ఫేమ్ సంతోష్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. పక్కా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కబోయే ఈ సినిమాకు బలరామయ్య బరిలోకి దిగితే.. అనే పవర్ ఫుల్ టైటిల్ రిజిస్టర్ చేయించారు. ఈ సినిమాలో టైటిల్ రోల్ చేస్తున్నాడు బాలయ్య. సంతోష్ శ్రీనివాస్ ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా అల్లుడు అదుర్స్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత బాలయ్య సినిమా ఉండబోతుంది. పవర్ ఫుల్ స్టోరీతోనే బలరామయ్య బరిలోకి దిగుతున్నాడని తెలుస్తుంది. మరి ఈయన దిగితే ఏం జరుగుతుందో చూడాలి మరి.

ఎస్పై అవ్వాలనుకున్నా : పవన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లా నేతలతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే వారితో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నెల్లూరు తమ అమ్మవారి ఊరని, ఇక్కడే పుట్టి పెరిగానని పేర్కొన్నారు. అందుకే నెల్లూరు అంటే ఎనలేని అభిమానమన్నారు. మొక్కలంటే విపరీతమైన ప్రేమ అని నెల్లూరులోని ఇంట్లో చెట్లు లేకపోవడం వల్లనే ఇక్కడ ఉండలేకపోయానని పేర్కొన్నారు. పదో తరగతి గ్రేస్ మార్కులతో పాయయ్యానని, చదువు మధ్యలోనే అపేసినా చదవడం మాత్రం ఆపలేదన్నారు. చిన్నప్పుడు గొప్ప ఆశయాలేం ఉండేవి కాదని, ఎస్పై ఉద్యోగంలో చేరి ప్రజలను రక్షించాలని అనుకునేవాడినని అన్నారు. కానీ ఇంటితోపాటు చుట్టాల ఇళ్లల్లోనూ రాజకీయ వాతావరణం ఉండటంతో రాజకీయ స్పృహ పెరిగిందన్నారు. సాటి మనిషికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే పార్టీ ప్రారంభించానని పవన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందుకే ప్రజారాజ్యం పార్టీ ఏర్పడినప్పుడు కూడా కీలకంగా పనిచేశానని అన్నారు. జనసేన పార్టీని ప్రారంభించాక పార్టీని నడపలేమని కొందరు నా ఆశయాన్ని నీరుగార్చేందుకు చూసినా భయపడలేదన్నారు. ప్రజాప్రతినిధులు చేసే పనులకు సామాన్యులు బలవ్వకూడదనే ఉద్దేశంతోనే ప్రజలకు సేవచేయాలనుకున్నానని తెలిపారు. విజయం సాధించినా, ఓటమిపాలైనా తన పోరాటం మాత్రం ఆగదన్నారు. అంబేడ్కర్ కలలుగన్న సమాజం రావాలని పవన్ ఈసందర్భంగా పేర్కొన్నారు. భావితరాల భవిష్యత్తు కోసమే జనసేన పనిచేస్తుందని వెల్లడించారు.

సమంత సొంత డబ్బింగ్

ఒకవైపు పర్సనల్ లైఫ్‌ని.. మరోవైపు ప్రొఫెషనల్ లైఫ్‌ని చక్కగా బ్యాలెన్స్ చేసుకుంటూ వరుస విజయాలు అందుకుంటుంది సమంత అక్కినేని. సిల్వర్ స్క్రీన్‌పై హీరోయిన్‌గా పీక్స్ చూసిన సామ్.. ఇప్పుడు వెబ్ రంగంలోనూ రాణిస్తున్నారు. ఇప్పటికే 'ఆహా' కోసం 'సామ్ జామ్' చేస్తున్న సమంత.. త్వరలో 'ఫ్యామిలీ మేన్-2'తో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. అమెజాన్ పాపులర్ సిరీస్ 'ఫ్యామిలీ మేన్' సీజన్-2 లో నెగటివ్ షేడ్స్‌లో కనిపించబోతున్నారు సమంత. ఇప్పటివరకు హీరోయిన్‌గా తన క్యూట్ పెర్ఫామెన్స్‌తో సందడి చేసిన సామ్.. ఈ వెబ్ సిరీస్ కోసం తొలిసారి యాక్షన్ సీన్స్‌లోనూ చెలరేగిపోయిందట. 'ఫ్యామిలీ మేన్' సీజన్ -2 కోసం సమంత పలు భాషల్లో సొంత డబ్బింగ్ చెప్పుకుంది. అలా సామ్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'ద ఫ్యామిలీ మేన్-2' ఈ నెల నుంచే స్ట్రీమింగ్ అవ్వాల్సి ఉంది. కానీ వి.ఎఫ్.ఎక్స్ వర్క్ పూర్తవకపోవడంతో జనవరి లేదా ఫిబ్రవరి నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కి రెడీ అవ్వబోతున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా 'ద ఫ్యామిలీ మేన్' పార్ట్ 2లో సమంత పాత్ర ఏ రీతిన మెప్పిస్తుందో చూడాలి.

వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మూమెంట్ కు ఆద్యులు (ఫౌండర్) అల్వార్ దాస్

మొదటి పేజీ తరువాయి

వాకర్స్‌కు మరియు ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసిన వారిని ఇంటర్నేషనల్ క్లబ్ వారు అభినందిస్తారని అన్నారు. 2020 డిస్ట్రిక్ట్ 101లో ఒకమారు రూ.10వేలు కట్టి 25మంది సభ్యులు ఎంజిఎఫ్ (మహాత్మాగాంధీ ఫెలోషిప్), రూ.30వేలు కట్టి ఇద్దరు సభ్యులు సిల్వర్ డోనర్స్‌గానూ, రూ.75వేలు చెల్లించి ఒక సభ్యుడు ప్లాటినం డోనర్‌గానూ సభ్యత్వం తీసుకున్నారు. వారిని వేదికపై ఘనంగా సత్కరించెదరని తెలియజేశారు. ఈ డిస్ట్రిక్ట్ 101లో అక్టోబర్, నవంబర్ నెలల్లో ఏయూ మాస్టర్స్ వాకర్స్ క్లబ్‌ను చేర్చుకుని చాప్టర్ నెంబర్ 1258 క్లబ్ అధ్యక్షులు వారికి అభినందించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షులుగా వాకర్ పి.అర్జునుడు (డిస్ట్రిక్ట్ గవర్నర్) వ్యవహరిస్తారని తెలియజేశారు. కోవిడ్ ప్రభావం తదుపరి చర్యలపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై అపోలో హాస్పిటల్ ఛీఫ్ పిఆర్‌వో డా.సమీ ప్రసంగిస్తారని గవర్నర్ పిల్లా అర్జునుడు తెలియజేశారు. ఈ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా వాకర్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏబి కుప్పురాం, (ఎంజిఎఫ్), గౌరవ అతిథిగా డా.సమీ, వాకర్ డి.పోలారావు (శ్రీ తిరుమల రియల్ ఎస్టేట్ & ఫార్మ లాండ్స్ అధినేత), వాకర్ డి.బాబ్జీ మరియు ప్రత్యేక ఆహ్వానితులు 2021లో ఎన్నికైన సభ్యుల బృందం హాజరవుతున్నట్లు తెలియజేశారు.

నడక సంఘాలు - వాకర్ క్లబ్‌లు

బృంద సహకారం వాకర్స్ ఇంటర్నేషనల్

పని విషయానికొస్తే మనకెన్నో సలహాలు అందుతుంటాయి. తల్లిదండ్రులు, పెద్దలు, గురువులు, శ్రేయోభిలాషులు అందరూ కష్టపడి పనిచేయమని నిజాయితీగా ఉండమని ఎన్ని ఇబ్బందులున్నా కర్తవ్య పాలన చేయమని చెబుతుంటారు.

ఇది వ్యక్తి విషయంలో జరుగుతుంటుంది. మరి బృందం విషయంలో దీనిని ఏవిధంగా అమలు పరచాలి? నేటి పనుల తీరులో, కార్యాలయాలలో ఒక వ్యక్తి శ్రమకు మించి ఒక బృందం, జట్టు లేదా టీమ్ పని చేసే తీరుకు ఎక్కువ ప్రాముఖ్యముంటుంది. ఒక్కొక్క వ్యక్తి ఒక పనే చేయవచ్చు కాని బృందంలో ఒక భాగంగా మాత్రమే ఉంటాడు.

జట్టు మొత్తం కలిసి పని చేస్తేనే అనుకున్న లక్ష్యం సాధించగల్గుతారు. ఒక జట్టు కలిసి పనిచేయాలంటే ఎంతో సమన్వయం, సహకారం అవసరం అవుతాయి. ఒక పని వేగవంతంగా సత్ఫలితాన్ని ఇవ్వాలంటే ఒక జట్టు ఎంతగా సహకరించాలో ఆలోచించండి.

ఒక లక్ష్యం సాధించటానికి ఒక బృందంలోని సభ్యులు కలిసి పని చేయటానికి అంగీకరించాలి. పాల్గొనే వారందరిలో ప్రతి వ్యక్తి చక్కగా పనిచేయాలి. అంటే సహకరించటం, సహనం చూపడం కూడా అవసరమవుతాయి. బృందానికి హితం కల్పించడమే తమ లక్ష్యం కావాలి.

అందరూ కలిసిమెలిసి సహకరిస్తే సరిపోదు. ప్రతి వ్యక్తి తన శక్తి సామర్థ్యాలు బృందం లక్ష్యం కోసం సమర్పించాలి. జట్టుగా పనిచేయటానికి ఎందుకు ప్రాముఖ్యతమివ్వాలి అంటే చాలా పనులు జట్టుగా పనిచేస్తేగాని సత్ఫలితాన్ని ఇవ్వవు. ఒక జట్టులో పనిచేయడంతో స్నేహభావం, నిష్ఠ పెంపొందుతాయి. మరింతగా శ్రమించి పరస్పరం ఆసరాగా నిలబడటానికి ఇది దోహదం చేస్తుంది. టీమ్ లీడరు ఏవిధంగానూ ఓడిపోకూడదు. పనిలో సమర్థతను, ఉత్పాదనను మెరుగుపరుస్తుంది. కొత్త విషయాలు నేర్చుకోవటానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తుంది. అందరూ కలిసి పని చేస్తున్నప్పుడు సామూహిక శక్తి ఆవిర్భవిస్తుంది.

ఒక జట్టులో పనిచేస్తున్నప్పుడు వ్యక్తిగతమైన పక్షపాతాలు, దుర్భమలు పక్కకు పెట్టవలసి వుంటుంది. మొత్తం జట్టుతో పాటు బాధ్యత పంచుకోవలసి ఉంటుంది. నియమాల ప్రకారం పనిచెయ్యాలి. మొత్తం జట్టుతో జవాబుదారీ ఉంటుంది. ఒక జట్టుకు ఏయే నైపుణ్యాలు ఉండాలి. అది పనిని బట్టి, లక్ష్యాలను బట్టి ఉంటుంది. సాధారణంగా చక్కటి ప్రణాళిక ఉండాలి. పనులు జరగటానికి మంచి వ్యవస్థ ఉండాలి. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉండాలి. సమస్యలను ఎదుర్కొని పరిష్కరించుకోగలగాలి. లక్ష్య సాధనకు కృషి చేయవలసి ఉంటుంది. క్రీడలలో మనకు మంచి టీమ్ వర్కు కనిపిస్తుంది. సినిమాలు అంతే. నాటకాలు అంతే.

ప్రథమంగా బృందం, లక్ష్యాల గురించే ఆలోచించాలి గాని తమ గురించి కాదు. బృందంలో ఏ సభ్యుడిని తక్కువగా చూడకూడదు. విషయాలు చర్చించాలి. పారదర్శకత ఉండాలి. సభ్యుల మధ్య మంచి సంబంధాలు ఉండాలి. బృందంలోని సభ్యులను ప్రోత్సహించే బాధ్యత నాయకునిదే. సభ్యుల మధ్య తగాదాలు ఉండకూడదు. చక్కగా పనిచేసి బృందం పనిని మెరుగుపరిచేవారిని గుర్తించి తగిన పురస్కారాలు ఇస్తూ ఉండాలి. టీమ్ వర్కుకూ, కలిసి పనిచెయ్యటానికి సంబంధించిన కథలెన్నో పంచతంత్రం లోనూ ఉన్నాయి.ఒక ఏనుగు,

కోతి స్నేహితులైనా వారిద్దరిలో ఎవరు కార్యసాధకులో అన్న విషయమై తగాదా వస్తుంది. ఇద్దరూ కలిసి తెలివైన గుడ్లగూబను తీర్పు చెప్పమంటారు. నదికి ఆవల ఉన్న ఎత్తైన చెట్టు నుండి పండు తీసుకురమ్మని గుడ్లగూబ చెబుతుంది. నదిని దాటడానికి ఏనుగు సాయం చేస్తుంది. పండు కోయటానికి కోతి ముందుకు వస్తుంది. ఇద్దరూ గుడ్లగూబ వద్దకు వచ్చి తమ గొప్పలు చెప్పుకుంటారు. మీరు జట్టుగా పనిచేసినందుకే కార్యం సాధించారు అని గుడ్లగూబ చెబుతుంది. ఐకమత్యమే బలం.

వాకర్. పి. అర్జునుడు, ఎం.జి.ఎఫ్,
ఉత్తమ కార్మిక ఉపాధాయులు,
(రాష్ట్రపతి అవార్డు గ్రహీత)
డిస్ట్రిక్ట్ 101, గవర్నర్ - 2020
వాకర్స్ ఇంటర్నేషనల్

కేకే రాజు పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా

వృద్ధులకు, యాచకులకు దుప్పట్ల పంపిణీ

సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పుట్టినరోజు సందర్భంగా ముందస్తు సేవా కార్యక్రమాల్లో భాగంగా యువజన విభాగ నాయకులు ఇషాక్ సింకా ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ కార్యాలయ ఇంచార్జి కటారి అనీల్ కుమార్ రాజు , యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి ఆళ్ల శివ గణేష్ చేతుల మీదుగా వృద్ధులకు, యాచకులకు దుప్పట్లు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ నెల 8వ తారీఖున జరగబోయే కేకే రాజు పుట్టినరోజు సందర్భంగా మూడు రోజులు పేదలకు దుప్పట్లు, అన్నదాన కార్యక్రమం, పళ్ళ, రొట్టెలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇషాక్ సింకా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ డైరెక్టర్ హరి శ్రీనివాస రావు, పెద్ద ఎత్తున యువజన సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా అభిమానమే కేకే రాజు బలం

- కేకే రాజు పుట్టినరోజు వేడుకలకు సిద్ధమవుతున్న ఉత్తర పార్టీ కార్యాలయ ప్రాంగణం
- పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాట్లు నిర్వహన
- ఆడంబరాలను పక్కనబెట్టి సేవా కార్యక్రమాలకే పెద్దపీట

సీతమ్మధార : ఒక వ్యక్తిని అభిమానించారు అంటే ఆ వ్యక్తిలోని నిర్మల హృదయం, పరులకు సహాయం చేసే మనస్తత్వం, కష్టం అన్న వారికి నేనున్నానంటూ చిరునవ్వుతో పలకరించి ఆప్యాయత, అనురాగాలతో వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్న నాయకుడై ఉండాలి...

ఇందుకు ఉదాహరణగా రాజకీయాలకతీతంగా ప్రజా నాయకుడిగా విశాఖ మహానగరంలో పేరుగాంచిన ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కేకే రాజును సూచించాలి... ఆడంబరాలకు దూరంగా ఉండే కే కే రాజు తన పుట్టినరోజు నాడు సేవా కార్యక్రమాలకి ప్రాధాన్యతనిస్తారు. కానీ తమ అభిమాన నాయకుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని సంకల్పంతో వైకాపా కార్యకర్తలు, అభిమానులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే ఉత్తర పార్టీ కార్యాలయ ప్రాంగణం మరియు నగరం నలువైపులా తమ అభిమాన నాయకుని ఫ్లెక్సీలు, భారీ కటౌట్లతో కేకే రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వినూత్నంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. యువజన విభాగం ఆధ్వర్యంలో సమాజ సేవలో భాగంగా కేకే రాజు పుట్టినరోజును పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

పలు చారిటీలలో వితరణ కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా పలు హిందూ దేవాలయాల్లో, చర్చల్లో, మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు, మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com